
ఓంతత్సత్.

శ్రీగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః.







# బ్రహ్మచర్యవ్రతప్రకాశిక.



సంపాదకుడు:

బ్ర॥ శ్రీ. మఱ్ఱ్యాల గోపాలదాసు





రెండవకూర్పు 200 ప్రతులు.

కాకినాడ:

పి. వి. రంగారావుగారి రంగా అండు కో.,

ముద్రాక్షరశాలయందు ముద్రింపబడి,

సంపాదకునిచే ప్రచురింపబడియె.

1921.

ఓం తత్సత్

శ్రీగురుభ్యోనమః

శ్రీగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః

# బ్రహ్మచర్యవ్రతప్రకాశిక.

ఇందు

శ్లో॥ యదక్షరంవేద విదోవదన్తి విశన్తి యద్యతయో
వీతరాగాః । యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్తేపదం సఙ్గ్రహేణ ప్రవక్ష్యే ॥ అని.

శ్రీభగవద్గీత.

ఇది

శ్రీవేణుగోపాల చరణారవింద సచ్చిదానంద మకరంద
పానమత్త చిత్త భృంగులగు బ్ర॥ శ్రీ॥ మట్నూరి
గోపాలదాసుగారిచే సంపాదింపబడి వారి యంతరంగ
[illegible] యనుమతించుటచే స్వకులోచిత ధర్మప్రవ
ర్తకులగు శ్రీ [illegible] సీతన్న
గుప్తనిచే ప్రోత్సాహింపబడి తత్సహా
యముతో రంగా అండ్ కో.,
ముద్రాక్షరశాలయందు ముద్రింపించి
ప్రచురింపబడియె.

కాకినాడ.

విజయతేఞాము.

# పీఠిక



మోక్షకాములారా !

## బ్రహ్మచర్యవ్రతప్రకాశిక.

ఈలోకంబున దైవోపాసకు లనేకులు గలరు. వారిలో యమనియమాది యోగసంపత్తిగలవా రధికులు. యమనియమాదులనగా :—

శ్లో॥ అహింసాసత్యమస్తేయం బ్రహ్మచర్యం దయార్జవమ్। క్షమాధృతిర్మితాహారశ్శౌచంచేతియమాదశ॥

శ్లో॥ తపస్సంతుష్టిరాస్తిక్యం దానమారాధనంహరేః॥ వేదాంతశ్రవణం హ్రీశ్చజపఇత్యాదిలక్షణమ్।

అని త్రిశిఖబ్రాహ్మణోపనిషత్తు వక్కాణించుచున్నది. దైవభక్త్యాదిగుణములు తమయందు గలవారైదైవోపాసన చేయవలెను. ఇవిలేక చేయు నుపాసనాయోగము పథ్యములేని యౌషధసేవవంటిదిగా నెన్నబడును. కాన ముముక్షువు లీగుణసంపత్తిగలవారై యుండవలెననుట.

ఇట్టివారికి దైవము త్వరలో సాక్షాత్కరించి వారివారి యభీష్టఫలములను సమకూర్చును. ఇందుకుమున్ను ప్రసిద్ధికెక్కియున్న ప్రహ్లాదాదులీ కలియుగమందు నామదేవకబీర్ దాసాదులు గొప్ప సాధులైయున్నారు.

ఇప్పుడు వారివలె భజించువారును బూజించువారును భా
వించువారును బెక్కండ్రున్నను గొందరియందుఁ బైఁ జెప్పినయ
మనియమాది భవ్యగుణములు లేనందున వ్యర్థమనోరథులై
శూన్యవాదులై మోక్షభ్రష్టులగుచున్నారు గావున ముముక్షు
వులకు సులభముగా దైవసాక్షాత్కారము లభింపవలెనని
యున్నచో వారికి బ్రహ్మచర్యవ్రతమందులో ముఖ్యసాధనం
బని నిశ్చయించి శ్రుతిస్మృతిదృష్టాంతసహ న్యాయముగా నీగ్రం
థము వ్రాయదలంచినవాఁడ గావున సజ్జనోత్తము లిందలి నా
తప్పులు క్షమించియొప్పులఁ గైకొన బ్రార్థించెద.

ఇట్లు సజ్జనవిధేయుఁడు.
ముటాన్నారు గోపాలదాసు.

ఓంతత్సత్.

శ్రీగురుభ్యోనమః

బ్రహ్మచర్యవ్రతప్రకాశిక.

ఉ. శ్రీశునిఁ గృష్ణుఁ గొల్చి మునిసేవితమైనతనరారు బ్రహ్మ
చర్యావ్రతులై తరించిన మహామహులౌ సనకాది
యోగులన్ శ్రీశుకు నాంజనేయునిఁ బ్రసిద్ధతపోధన
మూర్తిఁ భీష్మువిఘ్నేశుని నాత్మఁగొల్చెద నభీష్టఫలంబులు
నాకొసంగఁగన్ ॥

సీ. అసమమై యనవద్యమై మోక్షసాధనంబై రుషిపూజితం
బై వెలుంగు । బ్రహ్మచర్యాఖ్యసద్వ్రత మహామహిమం

బువర్ణింపనాయట్టివారలకును దరము గానిదియైన దైవ సంకల్పంబు నన్ను బ్రేరేపింప నవ్వైలి । రచియించితిని బాటోగాబ్రహ్మచర్యము(గూర్చి యందందు శాస్త్రవాక్య ములం జొనిపి సరసకవులార సుపదసంచారులార । నిగమ వాక్యానువర్తననిరతులార । దీనిగడచాక జనువుడీదీ షు బూని । యతిరహస్యంబు లిందుల నమరియుండు॥

గీ. బ్రహ్మచర్యవ్రతం బిందుబలుకబడిన కరణినవ్వాం(డు చ యింప(గడగునట్టి । నరునకిల దేవత్వంబ్రసన్నతలభించు। స్వల్పకాలంబులోన నిశ్చయముసిజము॥ ప్ర॥ బ్రహ్మచర్య వాన్కః॥ తా॥ బ్రహ్మచర్యముగలవాడెవ్వడు.

ఉ॥ అన్కలిశ్లోర్ధ్వరేతస్కః॥ తా ॥ శుక్లమును పైకి యాకర్షిం చిబిగబట్టినవా(డు. అని ప్రశ్నోత్తరరత్నావళియందు శ్రీశంకరాచార్యులువారు వక్కాణించియుండిరి. గనుక రేతోనిగ్రహము(కలవాడే బ్రహ్మచారియన(బడును. ఇం దుకుశ్రుతిప్రమాణము లనేకములుగలవు. అందుకొన్ని యిందుపొందుపరచెద.

ఇందుకు బ్రహ్మసూత్రము.

మూ ,, ఊర్ధ్వరేతస్సుచశబ్దేహి॥”

1. వ్యా॥ శ్రు॥ అథాతస్సంప్రవక్ష్యామిధ్యానం సంసార నాశనం। ఋతం సత్యం పరంబ్రహ్మ సర్వసంసారభేషజం ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపం మహేశ్వరం। సోహమి త్యాదరేణైవధ్యాయె ద్యోగీశ్వరేశ్వరమ్॥ అని దశరనో పనిషత్తు.

2. శ్రు॥ ఋతగ్ సత్యంపరంబ్రహ్మపురుషం కృష్ణపింగళం
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమోనమః॥ అని నా
రాయణయాజ్ఞవల్క్యోపనిషన్మంత్రభాష్యమున శ్రీవిద్యా
రణ్యస్వాములవారు యోగీశ్వరులు యోగనిష్ఠచే స్వకీయరేత
స్సును బ్రహ్మరంధ్రమున ధరియించి యూర్ధ్వరేతస్సుగలవా
రవుచున్నారని చెప్పుటవలన నట్టియోగీశ్వరులకును అనగా
మంత్రిలయ హఠ రాజయోగులకును సర్వమునుత్యజించిన స
న్యాసులకును సర్వకాలసర్వావస్థలయందున శ్రీనారాయణుని
దివ్యమంగళవిగ్రహమునందును బ్రహ్మతత్వమునందున ధ్యానదృ
ష్టిగలవారలకే వేదాంతవాక్యములను వినుట, యదితిరుగది
రుగనాలోచించుట అటులనిశ్చయించుట, అటులనిశ్చయించున
దిధ్యానగోచర మొనర్చుట, అనగా శ్రవణమనననిదిధ్యాసల
నుటస్వరూపముగాగల బ్రహ్మవిద్య చెప్పబడినదని వాక్రుచ్చి
యుండిరి. కనుక ధ్యానపరులు ఊర్ధ్వరేతస్కులు గావలెననుట.
ఇందుకు ఫలశ్రు॥ ఊర్ధ్వరేతా స్తపస్యుగ్రో నియతాశీచసం
యమీ । శాపానుగ్రహయోశ్శక్తస్సత్యసంధో భవేదృషిః,
॥తా॥ స్వకీయ రేతస్సును నీడ్చిపట్టుకొని యుగ్రతపస్సుచేయు
చు నాహారనియతుండై యింద్రియములను నిగ్రహించిన సత్య
వంతుడు శాపానుగ్రహ సమర్థుండైన ఋషియగునని శ్రుతిప్ర
మాణముగలదు. కావున పురుషునికి రేతోధారణవ్రతము శ్రే
యస్కరంబని యెరుంగవలయును మఱియు.

శ్రు॥ ఊర్ధ్వదండోర్ధ్వరేతాశ్చ ఊర్ధ్వపుండ్రోర్ధ్వయో
గవాన్ ।ఊర్ధ్వం పదమవాప్నోతి యతిరూర్ధ్వ చతుష్కవాన్ ।
అని వాసుదేవోపనిషత్తుద్ఘోషించుచున్నది. కనుక నను కేశుఁడు

మొదలయిన వారిని గూర్చి పిప్పలాదుఁడిట్లు పలికియున్నాఁడు.

శ్రు॥ తాన్ హసఋషిరువాచ॥ భూయఏవతపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయాసం వత్సరంసంవత్స్యథయథాకామం ప్రశ్నాన్ పృచ్ఛదయదివిజ్ఞాస్యామస్సర్వం హవోవక్ష్యామ ఇతి

తా॥ మీరు పూర్వము తపోనిష్ఠులయినను తిరుగ మనస్సుచేత అనఁగా నింద్రియనియమముచేతను శ్లో॥ స్మరణం కీర్తనం కేళిః ప్రేక్షణం గుహ్యభాషణం సంకల్పోధ్యవసాయశ్చక్రియా నిర్వృతిరేవచ॥

తా॥ అనగా, స్త్రీని స్మరించుట, పల్కుట, వినోదించుట, చూచుట, చూపుట రహస్యముగాభాషించుట, క్రీడింపనిశ్చయించుట, క్రీడించుటయును నెనిమిది లక్షణములు లేనిబ్రహ్మచర్యముచేతను ఆస్తిక్యబుద్ధ్యాదరములు గలవారై యొకసంవత్సరకాలముచక్కగా గురుశుశ్రూషల యందాసక్తిగలవారైనివాసముచేయుదురుగాక. అటుపైనెవనికేవిషయమునందుఁ దెలియనిచ్ఛగలదో యావిషయమునుగూర్చిప్రశ్నలనొనర్చప్రయోజనములనుఅడుగఁదగును. మీరడుగఁదగినప్రయోజనములను మేముదెలిసియుంటిమేని మీప్రశ్నలకు సకలోత్తరములను పల్కెదమనుచుబ్రహ్మతత్వజ్ఞుఁడగుపిప్పలాదుఁడు నాశుకేశుడు మొదలయినవారిని గూర్చిపల్కెనని ప్రశ్నోత్తరోపనిషత్తునందు వ్రాయఁబడియున్నది.

ఇందుకు పతంజలిసూత్రము.

సూ॥ బ్రహ్మచర్యప్రతిష్ఠాయాం వీర్యలాభః॥ అనిపలికియున్నారు. గావున బ్రహ్మవిద్యకును బ్రహ్మాదులను దర్శిం

చుటకును అష్టలితోర్ధ్వరేతస్క-బ్రహ్మచర్యము ముఖ్యసాధనము యైయున్నది. ఇందుకు భీష్మాచార్యులవారు.

గీ॥ బ్రహ్మచర్యమహింసనాఁబరగుపరమ । ధర్మములు రెండును న్వోయుత్తమతపంబు। దానిఁగలవాడు నిర్మలజ్ఞానయోగ।వంతుఁడై చూడనేర్చు సర్వంబునపథు ॥ అని భారతశాంతిపర్వమందుఁ బలికియున్నారు. కనుక వీర్యలాభమహిమగని పెట్టవలెనట. ఎట్లన—

ఈలోకమందుఁ గొందరు బుద్ధిమంతులు కొన్ని ద్రావకపుటద్దములమూలమున (అనగా ఫొటోగ్రాపుటద్దములనుట) స్థావరజంగమాదిరూపముల నాకర్షింపఁజేసికొని దానియందుఁదరూపము లెట్లుగనుగొనుచున్నారో యట్లనేమనయథార్థస్వరూపంబగు ప్రత్యగ్బ్రహ్మము మనస్సనే యద్దముచేసమస్తము నాకర్షింపజేసికొని దానియందు సమస్త చరాచర ప్రపంచమును గనుగొనుచున్నాడని యెరుంగవలెను.

ఎట్లన—ఫొటోగ్రాపులీయమనుఁడద్దములతో గూడియున్న యొకపెట్టెను గల్పించి యందుదావ్రకముతోఁ జేరియున్న మరియొకయద్దమునమర్చి యాపెట్టెకెదుటఁగాన్పించుచున్న రూపములను పెట్టియందుఁగలయద్దములమూలమునలోపల నమర్చబడియున్న ద్రావకపుటద్దముచే నాకర్షింపజేసి ద్రావకపుటద్దమునకు దానికాధారమైయున్న పెట్టెకు పెట్టెకెదుటనున్న రూపములకు నంటకసాక్షిగా నెట్లుండునో యటువలె నేమనలోఁబ్రత్యగాత్మబ్రహ్మము నేత్రములతోఁగూడియున్న యీ దేహమునందువీర్యపూరితమైనమనస్సునుంచి దేహమున

కెదుటనున్న సమస్త రూపములను దేహమునకున్న నేత్రము
లమూలమున లోపలగల యన్నరసమయమయిన మనస్సుచే
నాకర్షింపఁజేసిమనస్సునకు దానికాధారమైయున్న యీదే
హమునకు దేహమునకెదుట గాన్పించురూపములకు అనగాదృ
ష్టదర్శనదృశ్యరూపములకును౽టక సాక్షిగానున్నాఁడని యె
ఱుంగవలెను. ఈసాక్షిచైతన్యమేమన యథార్థస్వరూపంబ
ని శ్రుతిస్మృతులు వర్ణించుచున్నవి. కనుక సమస్తము
మనస్సునందెపొందింపఁబడుచున్నదనుట. అనగా సమస్త చరా
చరప్రపంచమును మనస్సేయాకర్షించుకొని తదాకారముగా
పరిణమించుచు ప్రకాసించుచున్నదని తాత్పర్యము.

వివరముగా వివరించెద చక్కగా వినుండు-పైచెప్పిన
మనయథార్థస్వరూపంబైన ప్రత్యగ్బ్రహ్మముపాటొగ్రాపు తీ
యు మనుజునిగాను, నేత్రముల గూడియున్న యీదేహ
మును పైనుదహరింపఁబడిన పెట్టెగానునీదేహాంతరమందున్న
యున్న రసగర్భితమైయున్న మనస్సుద్రావకపుటద్దముగాను (అ
న్నరసమనగా వీర్యమనుట) ఇచ్చట నెదుటగాన్పించు రూపము
లవలెఅనగాసచరాచరప్రపంచమువలెమనమనోగోచరంబైన
బాహ్యాంతరరూపములన్నియు దృశ్యప్రపంచముగాను నెఱుం
గవలెను.

ఇచ్చటసూర్యకాంతి ననుసరించి ద్రావకపుటద్దమెవటి
రూపములను నాకర్షించినట్లునంవిత్సూర్యుని అనఁగా ప్రత్య
గాత్మననుసరించి స్వప్నప్రపంచమునందును. ఈసూర్యచంద్రా
గ్నులననుసరించి యీబహిఃప్రపంచమందునుమనమనోదర్పణ

ముతన మొదటి రూపముల నాక్షిణించిత దాకారముగా బఠినమిం చి ప్రకాశించునని తాత్పర్యము. ఇందుకు శ్లో॥ కింజ్యోతి స్తవభాను మానహనుమే, రాత్రౌప్రదీపాదళిం,స్యా దేవంరవి దీపదర్శనవిధౌకిం జ్యోతిరాఖ్యాహిమె। చక్షుస్తస్యనిమీల వాదిసమయేకిందీర్ధియో దర్శనే। కింతత్రాహమతో భవా న్పరమకమ్జ్యోతిస్తదస్మిప్రభో॥ అనియున్నది గనుక బుద్ధిమం తులుగ్రహించవలెను.

ఇచ్చట పాటోగ్రావు నాశర్షించుటకు సూర్యుని ప్రతి ఫలితకాంతివలె నాత్మయొక్క ప్రతిబింబితకాంతియె జీవుండని యెఱుంగవలెను. యీజీవకాంతితో మనసమన్ను పరూపము లను పొందుచుండుననుట. జీవునకు మనన్సుకుతత్ప్రాయః పిండ మువలె అన్యోన్యా శ్రయముకలిగి వర్తింపబడుచున్నది.

శ్లో॥ ఆత్మనస్సచ్చిదంశశ్చబుద్ధేర్వృత్తిరితిద్వయం। నం యోజ్యచావివేకేనజానామీతి ప్రవర్తతే,, అనియాత్మ బోధ వక్కాణించుచున్నది.

శ్లో॥ బుద్ధ్యాంత్మభాన యోరైక్యం జీవఇత్యభిధీయతే బుద్ధ్యాదిసాక్షిబ్రహ్మైవతస్మిన్నిర్విషయొఖలమ్। అనియధ్యాత్మ రామాయణముద్ఘోషించుచున్నది.

క। చిరళింబకర్తస్సృష్టికిచిత్తమజీఖండు గాకజీవుఁడు వేతె చిత్తమున జేయుక్రియలను, జిత్తవ్యతిరిక్తమైనచేతలు గలవా! అనివాసిష్ట రామాయణము.

క॥ ప్రతనుప్రాణమనోగ్ర। స్థితిబుద్ధియెబిందువఁదు తెలఁగడి యాత్మప్రతిబింబమె కళ పవనోన్నతఘోష మెసుమ్ము ప్రణవనాదము వత్సా॥

క॥ ఆనాదబిందుకళలం గానంబడుచుండువానిఁగ నుపురుషుఁడౌ ప్రజ్ఞానఘనుఁడైన రాముడునానావిధతత్వములకునాథుఁడుపుత్రా

అనిశీతారామాంజనేయ మందువ్రాయబడియున్నది గనుక మనోజీవులకు నన్యోన్యా శ్రయమనుట-గనుక పైజెప్పిన ప్రకారం పాటిగాప్రుతియుపెట్టెకునె దుటనున్న యాకృతులకు అందులో వెలుతురు నసరించి యాకర్షించుచున్న దాప్రవక పుటర్ధమునకు నంటక సాక్షిగా పురుషుండెటుల నున్నాఁడో యటువలెన యీనామరూపప్రపంచమునకు నీదేహమునకు నిందులోనుంచఁబడియాత్మకాంతిచేనమస్తప్రపంచము నాకర్షించితదాకారముగాఁ బరిణమించు చుండెడుమనస్సునకు నంటకసాక్షిగాఁగూటస్థబ్రహ్మము అనఁగా ప్రత్యగాత్మబ్రహ్మముచూచుచు సర్వదృగాత్మయై ప్రకాశించుచున్నాఁడనయెఱుంగవలయును. అనగా శుద్ధజ్ఞానమని తెలియవలెనుఇందుకు గీ॥ తెలియఁబడుచున్న విశ్వంబు దృశ్యమనుచుఁ। దెలివినైసర్వము న్గాంచుదృక్కు నేను। మిగులనాకంటెవన్యమేమియును లేదు సత్యమిదిసర్వవేదాంతసంగ్రహంబు॥ అని సీతారామాంజనేయ మందు శ్రీరామునిచేఁబలుకంబడియున్నది.

కనుక నే "ప్రజ్ఞానంబ్రహ్మ" యనుమహావాక్యమిట్లుగ బోధించు

చున్నది ఎట్లన శ్లో॥ ఏనేక్షతేశృణోతీదంజిఘ్రతివ్యాకరోతిచ।
స్వాద్వస్వాదు విజానాతి తత్ప్రజ్ఞానమితీర్యతే। శ్లో॥ చతుర్ము
ఖేంద్రదేవేషుమను జాశ్వగవాదిషు। చైతన్యమేకం బ్రహ్మ
తః ప్రజ్ఞానం బ్రహ్మమెద్యపి॥ అని మహావాక్యలక్ష్యార్థ
భావము మనయథార్థస్వరూపమని బోధించుచున్నది గను
క ఇట్టిమహావాక్యలక్ష్యార్థ భావమునుదెలిసి ప్రజ్ఞానాత్ములై
యెవ్వరుందురో వారీదేహేంద్రియాది సమస్త విషయవాసనల
ను నంటనివారై ప్రహ్లాదాదులవలె సుఖముగాఁబ్రకాశింపఁగ
లరు. ఈరహస్యమెరిగినప్పుడె బంధమోక్షము అనఁగా జీవన్ము
క్తియు పరిపూర్ణసచ్చితానంద పరబ్రహ్మపట్టాభిషేకము.

ఈప్రపంచసుఖదుఃఖాదులెవ్వరిని చెందుచుండుననిన
మనోమయునియందు సంగతమవునని యెఱుంగవలెను ఇందుకు
శ్లో॥ రాగేచ్ఛాసుఖ దుఃఖాది బుద్ధౌసత్యాంప్రవర్తతే। సుషు
ప్తౌనాస్తి తన్నాశేతస్మాద్బుద్ధేస్తు నాత్మనః॥ అనియాత్మబోధ
వక్కాణించుచున్నది.

ఉ॥ శ్రోత్రము జిహ్వనాశికము శోభితగాత్రముదీప్తవిస్ఫుర।
నేత్రముమానసంబుగడు నేర్పునజీవుఁడు బొందిశబ్దమున్।
ఘ్రాత్రిరసంబు దావియును స్పర్శమురూపమునాశ్రయించిత।
చ్చిత్రవిచిత్రసౌఖ్యములఁ జెందుచునుండుఁ బాండవోత్తమా।
అని గీతాతాత్పర్యము వక్కాణించుచున్నది. గనుక మనోబ
ద్ధుండైన జీవుండె మనోవికారములు పొందుచుండుననుట.

ప్రశ్న॥ పైజెప్పిన పాటోగ్రపు తీయుద్రాక్షపు టద్ద
మునకు నిందులో శుక్లమయ మనస్సునకు నుపమానమువరె

అంగద్వమునకు ద్రావికమునకు కూడిక నేర్పాటుచేసినట్లు మనసుకు అన్న సారంబగు వీర్యమునకు సంబంధమెట్లనిన, ఇందుకు ఛాందోగ్యము వినుండు.

శ్రు॥ అన్నమసితస్త్రేధా విధీయతె తస్యయఃస్థవిష్ఠోధాతుస్తత్పురీషంభవతి యోమధ్యమస్తన్మాగ్ సం యోణిష్ఠస్తన్మనః ॥

౨ ఆపఃపీతాస్త్రేధావిధియస్తే తాసాంయఃస్థవిష్ఠోధాతుస్తన్మూత్రంభవతి యోమధ్యమస్తల్లోహితంయోనిష్ఠస్సప్రాణః॥

3 తేజోసి తస్త్రేధావిధీయతే తస్యయస్థవిష్ఠోధాతుతదస్థిభవతి యోమధ్యమస్సమజ్జాయోనిష్ఠస్సవాక్ ॥ అన్నమయగ్ హిసోమ్యమన ఆపోమయః ప్రాణస్తేజోమయీవాగితి॥ అని పఠింపంబడియున్నది.

ఇందుకు సానందోపాఖ్యానమరిదు వినుండు.

గీ॥ జఠరవహ్ని వలనజంతువుల్ భక్షింపం। బడినయన్నమంత్యభాగమగుచు । బక్వమౌచు బరగుఁబంకపురీషమై గర్భగోళమందుఘనవిచేక॥

గీ॥ అన్నసారంబు మధ్యాంశమా యెమాంస ।
మందుసూక్ష్మాంశమున మనంబాయెఁగాన ।
సన్నమయమని మనము పరిఖ్యాతినొందె ।
నుదకహారంబు మూత్రమైయొప్పుచుండు ।

గీ॥ అందుమధ్యాంశమున రక్తమాయెదాని। సూక్ష్మభాగం
బుప్రాణంబు నవ్వ్యయట్లు। గాన ప్రాణంబు భువనాత్మ
కంబనంగ। మాన్యులెన్నుదు రఖిలనమ్మతముగాఁగ॥

అని యీప్రకారం పిండోత్పత్తిప్రకరణమందు వ్రా
యఁబడియున్నది.

కందార్థము॥ అన్నముసూక్ష్మాంశముమన। సన్నగనీరంబు
ప్రాణమెరుగుముయీరెం। డెన్నదు గలియవోనాడే। సున్న
మహిమాయెరుక మాటసుగుణ సంపన్నాకలి యుట యెరుకను
మి యింతకన్నా॥ అని వ్రాసియున్నారు యెరుకనఁగా
జీవుండని తాత్పర్యము.

ఇందుకు గీ॥ జ్ఞానాజ్ఞానముల కుపాశ్రయముబుద్ధి। తత్త్వాహం
కారానూనతత్వగాధ్యంబైన। యెఱుక, దానినిజీవుడనిచె
ప్పసుప్రీతుల్॥ అని భీష్ములవారు శాంతిపర్వమందు చెప్పి
యున్నారు.

సీ॥ అన్నరసమువలన నలబిందురసమాయెఁ బిందురసమువలన
బీజమాయె॥లని వేమనయు పలికియున్నాఁడు.

శ్రుతిఅన్నాత్పురుషః సవాఏషపురుషోన్నరసమయః॥ అని తైత్తి
రియము ఘోషించుచున్నది.

ఇట్లనేక ప్రమాణములచే మనస్సుఅన్నమయమని జీవు
డుదానికళయని పక్షాణించఁబడియున్నది. కనుక అన్నరసమై
నవీర్యము మనోరూపమై జీవకళతో నమ స్తప్రపంచమును

నాకర్షించి తదాకారముగాఁ బరిణమించి ప్రకాశించు చున్నదని యెఱుంగవలెను.

ప్ర॥ ఇచ్చట ద్రావకపుటద్దమునందున్న ద్రావకములో సువర్ణరజతతామ్రలోహాదుల సారాంశము చేరి యెదుటిరూపములకునే వర్ణవైఖరులుండునో యావర్ణవైఖరులు నాకర్షించి తదాకారముగాఁ బరిణమింపఁజేసినట్లు మనోదర్పణమందున్న యన్నరసవీర్యమునకు జగద్రూపములయొక్క రూపలావణ్యముల నాకర్షించి తదాకారముగాఁబరిణమించుటకు సామర్థ్యమెట్లేర్పడివదనివ; మనముభక్షించు పదార్థములు పంచభూతమయ జనితములుగావునఁ బంచభూతములకు వర్ణములుగలవు అవిదెవ్వియన ॥

శ్లో॥ రక్తశ్వేతంతథాకృష్ణం నీలపీతాదిశోభితం । తన్మధ్యేవర్ణితం ఏనతజ్యోతి బ్రహ్మకేవలం॥ అని రాజరాజేశ్వరీయోగశాస్త్రమునందీప్రకారము పంచభూతములకు వర్ణములు నిర్ణీతము గావింపఁబడియున్నవి. ఇవి యన్నసారంబగు వీర్యమందణగి మనస్థలమందు చేరి మనోరూపమై మనస్సు దృగ్విషులమూలమున వట్టువలగాఁ జూచెడు రూపములను నాకర్షించుచు తదాకారముగా పరిణమించుచుండుననుట. ఇందుకు

క॥ మనువుగహృదయాకాశము । గనుపట్టుంజూవులగుచుఁ గన్నుల వెంటం । జనునదిమనముగుఁగావునఁ । గనఁదగునాకాశపంచ కంబుచుఁవగన్ ॥ అనియు

వ॥ ఇట్లు తచలోనవంబులకుఁ గనుచూపుమేరగోచరంబైన
హృదయాకాశంబునందుఁ గేవలనిరాకారంబైన గుణరహి
తాకాశంబు నిబిడనిహారనీరంధ్ర గాఢాంధకారంబైన ప
రాకాశంబు ప్రళయకాలప్రజ్వలజ్జ్వాలాభీలతావానలాకా
రంబైన మహాకాశంబు వివిధ విచిత్రవితతాపరిమితద్యుతిభ
రితంబైన తత్త్వాకాశంబు ప్రచండమార్తాండమండల శత
కోటి ప్రభాభాసురంబైన సూర్యాకాశంబును పంచాకాశం
బుల నవలోకింపవలయు మరియును ॥

ఆ॥ ఆంజనేయవిను । తదాకాశపంచక । మధ్యమమున వెలుఁగు
మహితకళల । చందమెల్ల నీకు, ముందుగా వినుపింతు । సంది
యములుమాని పొందువాని । అనిసీతారామాంజనేయ
మందుపలుకఁబడియున్నది మరియు.

శ్రు॥ అథాహ,యాజ్ఞవల్క్యఆదిత్య మండలపురుషంపప్రచ్ఛ
భగవన్నన్తర్లక్ష్యాదికం బహుధోక్తమ్। మయాతన్నజ్ఞాతం
తంబ్రూహిమహ్యం । తదుహోవాచ । పంచభూతకారణం
తటిత్కూటాఽభం తద్వచ్చతుఃపీఠం । తన్మధ్యేతత్త్వ
ప్రకాశోభవతి । సోఽతిగూఢఅవ్యక్తశ్చ । తద్జ్ఞానప్లవాఽ
ధిరూఢేనజ్ఞేయం । తద్బాహ్యాఽభ్యంతర్లక్ష్యం! తన్మధ్యేజగ
ల్లీనం । తన్నాదబిందుకలాఽతీతమఖణ్డమణ్డలం । తత్సగుణ
నిర్గుణస్వరూపం ! తద్వేత్తావిముక్తః । ఆదావగ్నిమణ్డలం।
తదుపరిసూర్యమణ్డలం । తన్మధ్యేసుధాచన్ద్రమణ్డలం ।
తన్మధ్యేఽఖణ్డ బ్రహ్మతేజోమణ్డలం । తద్విద్యుల్లేఖావచ్ఛు
క్లభాస్వరం । తదేవశాంభవీలక్షణం । తద్దర్శనేతిస్రోదృ

ష్టయః । అమాప్రతిపత్పూర్ణిమా చేతి। నిమీలితదర్శన
మమాదృష్టిః॥ అర్థోన్మీలితంప్రతిపత్ । సర్వోన్మీలనంపూర్ణి
మాభవతి। తాసుపూర్ణిమాభ్యాసఃకర్తవ్యః। తల్లక్ష్యంనా
సాఒగ్రం । తదా తాలుమూలే గాఢతమోదృశ్యతే ।
తదభ్యాసాదఖణ్డమణ్డలాకారజ్యోతిర్దృశ్యతే । తదేవసచ్చి
దానన్దంబ్రహ్మభవతి । ఏవంసహజానన్దే యదామనోలీ
య్యతే తదాశామ్భవీభవతి । తమేవఖేచరీమాహుః । తద
భ్యాసాన్మనస్థైర్యం । తతోవాయుస్థైర్యం। తచ్చిహ్నానిఆదౌ
తారకవద్దృశ్యతే। తతోవజ్రదర్పణం । తతః పరిపూర్ణ
చన్ద్రమణ్డలం । తతోనవరత్నప్రభామణ్డలం । తతోమధ్యా
ఒహ్నార్కమణ్డలం । తతోవహ్నిశిఖామణ్డలం। క్రమాద్దృ
శ్యతే ॥ తదాపశ్చిమాభిముఖ ప్రకాశః । స్ఫటికధూమ్ర
బిన్దునాదకలానక్షత్ర ఖద్యోతదీపనేత్ర నవరత్నాదిప్రభా
దృశ్యన్తే తదేవప్రణవ స్వరూపం॥ అని మణ్డలబ్రాహ్మ
ణోపనిషత్తు వ్యాఖ్యానించుచున్నది. ఇందుకు శ్లో॥ అన్తర్ల
క్ష్యం బహిర్దృష్టి ర్నిమేషోన్మేషవర్జితః । విశేషాశామ్భ
వీముద్రాసర్వతన్త్రేషుగోపితః ॥ అనియున్నది గనుక ఈ
ప్రకారము పూర్ణలక్ష్యములో హృత్పుండరీకమందు సమస్త
దేవతారూపములను వైకుంఠాదిలోకములను ననేక తేజో
రూపములను గాంచఁగలరని తాత్పర్యము గనుక దృఢవీ
ర్యమనస్కులుగావలెనట. ఇందుకు భారతశాంతిపర్వము
వినుండు.

క॥ ఆమాపుమజిగిచిత్తం। బేచవిశింబోదు పోయనేనిమరులు
పన్ । గోచరమగు వెలిచవ్రులం। బాచినలోచవినిలిచిప
రమాత్మగన్ ।

తా॥ చిత్తము, మీాదచెప్పంబడిన, యంతర్నాడీగతినెఱిం
గనేని మరియేవిషయమందు దగలదు. అట్లుదగిలినను దిర్రిష్టు
టనులభము. చిత్తమునకు భాహ్యాపదార్థములయందతిమో
హమును నివారించితిమెనిలోన నిలచిపరమాత్మనెఱుంగఁగలదు.

క॥ ఆవిధముశుక్లగతిగను। భావమునకుఁగానివట్టుపడదు విను
ము శు। క్లాకశముసంకల్పబ। మూలానము శుక్లమునకు
నఖిలాంగకముల్ ।

తా॥ ఆత్మనెఱుంగుట, శుక్లగతినెఱింగిన మానసమునకే
గాని కలుగదు. శుక్లము (వీర్యము) మనస్సువలననే సంభవిం
చుచున్నది. శుక్లమునకు సర్వాంగములును నెలవు.

క॥ అరయఁగసంస్పర్శమునను। దిరుగుమవడుశుక్లమనుట తెర
గేసంక। ల్పరతింగలదేసోంకినఁ। జరియింపకుండంగవల
యు సంకల్పంబుల్ ।

మోహమునకు హేతువగు స్త్రీదేహమునంటినమాత్రము
న వీర్యముచెలించుననుటన్యాయమా? మనస్సునకభిప్రాయము
గలిగినమాత్రముననె మోహముతీరెనా మోహజనకమగువ
స్తువులు తగిలినమాత్రముననె మనస్సులు చెలింపగూడదు.

గీ॥ అత్రిమునియిందద్రైపత్యమునిజనులకు తెలిపెనదిగారణ
ముగనింద్రియమనఁగ।బరఁగూజావె న్వటీజంబుపరమ వెల్ల।
ధాతువులకది వినుపుత్రదానివిధము॥

తా॥ ఆవీర్యముదేవేంద్రునిదేవతగాగల పదార్థమనియ
త్రిమహాముని పలికెను. కావున నె దానికింద్రియమను పేరుగలి
గెను. శరీరమందలి మాంసాదులన్నిటిలోనది ముఖ్యముదాని
రీతి సెలంగించెదవినుము.

అ॥ శుక్లమునికుమనస్సు సూక్ష్మరూపముమనో।బలమువిల్వత్రిం
పఁబక్వవృద్ధి। యోపుఁదరుణ వృద్ధులొపరజ్ఞానదో। ర్బల్య
మూఢవికలభావులగుట॥

తా॥ శుక్లమునకుమానసమే సూక్ష్మరూపము మనస్సు
యొక్క వేగమునుసహించుటకు బక్వమయినబుద్ధిగలవాడనమ
ర్ధుడు.దుర్బలమైన బుద్ధిసిగలవారు గావున వృద్ధులును జ్ఞానహీ
నులు గావున బాలురుమనస్సునుంపజాలరు.
క॥ కావునశుక్లస్థితికిం। గావించినయట్టి పుణ్యకర్మములకు వా।

త్సేదితయమనియమాదుల। తోవసారనువలయు విషయ
దూరాత్మకుఁడై॥

తా॥ కావునశుక్లమును జెడనీయక నిలుపుటకై పెద్దలచేనాచరింత
బడిన యమనియమాదియోగమార్గముల నాశ్రయించవలయు
ను.విషయములంజిక్కకూడదు.

క॥ అరయఁగ విషయము లెంతయు । దురంతములు వానియందుఁ
దొడరిన చేటుం । బొరయుదురు దొడరకున్నం । బరమప
దవియున్మహానుభావులకు నగున్ ॥

తా॥ ఇంద్రియవిషయములనెంతకాలమనుభవించినను గ
డపడు. ఆభోగములయందుఁదగిలి వర్తించినఁ జేటుగలదుగాని
గోరనిమహాపురుషుండుత్తమలోకంబులనుండగలడు.

క॥ జననముజరయును మరణం । బును మొదలఁగఁగలుగుదుఃఖ
ములులోకమునం । గనుఁగొనిబుధుండు మోక్షం । బునకు
ద్యోగించునియతిభూతహృదయుఁడై ॥

గీ॥ వాఙ్మనఃకాయములు శౌచవంతములుగఁ । జేసికొని యవ
హంకారశీలశాంత । బుద్ధియై నిరపేక్షతఁబొందియఖిల ।
భూతదయఁగల్గిమెలఁగంగ బోధమొందు ॥

క॥ మనసును వాక్కును గాయం । బునియంత్రితములుగఁ జేసి
పొందుదురుధనం । బున కైముత్రిచ్చులుదానిం । గనుగొనఁ
గావలదె మోక్షకాంక్షికి వత్సా ॥

గీ॥ బుద్ధిగొని మనంబుపోనీక నిలిపిమ । నోనియుక్తి నింద్రియముల
నాఁగి । విషయసమితి నెడలవిడిచినవానికి । ననిమిషులుప్ర
సన్నులగుదురనఘ ॥

క॥ విను దేవతాప్రసాదం । బున నిర్మలయోగతంత్రములు పనుప
డున । య్యనువున నిశ్చలమతిని । ల్పునదిశిథిలతాన్నపానసు
ఖతృష్ణుండై ॥

అనియుట్లుభీష్మాచార్యులవారు పలికియుండిరి. గనుక బుద్ధి మంతులు హృత్పుండరీక భ్రూమధ్యాదులయందుంగల చిత్కళావిభూతులును దేవతారూపములును చక్కగాగాంచి సేవించవలెననుట.

శ్లో॥ హృదయేకల్పమెద్యోగీతస్మిన్ త్సర్వముఖంలభేత్ ॥ అనియుత్తరగీతపలుకుచున్నది. గనుక సమస్తముఅనగా చరాచరప్రపంచమునుహృత్పుండరీకసుషుమ్నానాళీరంధ్రాంతర్గతమైపరికాశించుచున్నదని తెలుసుకొనవలెను. ఇందుకు

శ్లో॥ ఇడాపింగళయోర్మధ్యే సుషుమ్నా సూక్ష్మరూపిణి ।సర్వం ప్రతిష్ఠితంతస్మిన్ సర్వగంసర్వతోముఖం ॥ తస్యామధ్యగతాన్సూర్యసోమాగ్నిపరమేశ్వరాః । భూతాలోకాదిశః క్షేత్రాసముద్రాపర్వతాశ్శిలాః ॥ ద్వీపాశ్చనిమ్నగావేదా శాస్త్రవిద్యాకలాక్షరాః ।సర్వమంత్రిపురాణానిగుణానత్త్వాదయోపిచ ॥ బీజంబీజాత్మకాస్తేషాం క్షేత్రిజ్ఞాప్రాణవాయవః । సుషుమ్నాంతర్గతంవిశ్వం తస్మిన్సర్వం ప్రతిష్ఠితం॥ అని యుత్తరగీతయు ఇందుకు

శ్రు॥ తస్యాంతేసుషిరగ్ సూక్ష్మంతస్మిన్సర్వంప్రతిష్ఠితం తస్యమధ్యేమహానగ్ని ర్విశ్వార్చిర్విశ్వతోముఖః ॥ అని నారాయణోపనిషత్తునువక్కాణించుచున్నవి.

మత్తకోకిల ॥ కోటిసూర్యులు కోటి చంద్రులు కోటికోటి తటిల్లతల్ సూటిగా పరిపాటిగానొక చోటనిల్చిపరీతిన। మేల్మిటివెల్గుదగందికూటమునీతుచూడుముద్యశ్యమున్ । దాటిమాయనుమాటిమాటికిదాల్మి చేసటుమీాటెచున్ ॥

అని సీతారామాంజనేయము వక్కాణించుచున్నది.

సీ॥ వేదాంతమనుచుబ్రహ్మాదులెంచిన వెల్గు నాదాంతసీమ
నుపదరువెల్గు। సాధుజనానంద సంపూర్ణమగు వెల్గు బోధకు
నిలయమైపొవగు వెల్గు । ద్విదళాబ్జమధ్యమందుదయమయిన వె
లుంగు సుషుమ్న నాళంబుజొచ్చివెల్గు। చూడచూడగ మహాశో
భితంబగు వెల్గు నిఖిలజగంబులునిండి వెల్గు। శతకోటిసారసహితు
లుమించిన వెల్గు మేరుశిఖరంబు మీరి వెల్గు। అట్టి వెల్గును నెపుడు
బాహ్యాంతరమున । తెలియనేర్చినయతడె పో దేవుడనగ ॥ మద
రిభువిపాల, మునిజనాహ్లాదయలోల, వేణుగోపాల, భక్తసంత్రా
ణసీలా॥ అని వేణుగోపాలశతకకారులువక్కాణించియున్నారు.
గనుక నచ్చటి దివ్యతేజోవిభవములను గనుగొని తద్రూప
వంతులై ప్రకాశించవలెననుట. భావనావిశేషమువలన స
మస్తము పొందనౌవనుట. ఇందుకు

శ్రు॥ నారాయణమనోయుంజన్ నారాయణమయోభవేత్।
వాసుదేవమనోయుంజన్। సర్వసిద్ధిమవాప్నుయాత్ । య
థాసంకల్పయేద్యోగీ యోగయుక్తోజితేంద్రియః। తథా
తత్తదవాప్నోతి భావవహ్నిత్రికారణమ్॥ అని యోగశిఖో
పనిషత్తు వక్కాణించుచున్నది. గనుక నిర్మలనిశ్చలచిత్తవృ
త్తితో॥ మనభ్రూమధ్య హృత్పుండరీకాదులయందునుంగల
తేజోరూపములను శ్రీరంగాదిదివ్యక్షేత్రములయందును
మనయిండ్లయందుగల మనోహరములైన రామకృష్ణాది ప్ర
తిమారూపములను ధ్యానభావనచే సాక్షరించి తదాకార
ముగాపరిణమించ నౌనని యెఱుంగవలెను. ఇందుకు దృష్ట

వీర్యమునన్నులు కావలెననుట దృఢవీర్యులుకాని మొదలఁ
దద్రూపధారణలను బొందఁజాలరని తాత్పర్యమువలయున
ఇచ్చట ద్రావకపుటద్దము ద్రావకమున్నప్పుడెదుట రూప
ముల నాకర్షించి ద్రావకబలము లేనప్పుడెట్లాకర్షింపనేరదో
యట్లనేమనమునన్నువీర్యబలయుక్తమైయున్నప్పుడు సర్వము
నాకర్షించి వీర్యబలము లేనప్పుడు ఎదుటిరూపముల నాక
ర్షించనేరదని యెఱుంగవలెను.

ఇదియునుంగాక ద్రావకపుటద్దము నాకర్షించినరూపములు
ద్రావకమందుండి ద్రావకముతుడిచివేసినప్పుడు దానితో
నెట్లుహరించుచున్నవో యట్లనే మనమునన్ను నిరంతరము
భావించుచు సేవించుచుఁ దదాకారముగాఁ బరిణమించుచు
న్నరూపములు మనవీర్యపతనముకాఁగానె యావీర్యముతో
వందున్న రూపములు హరించిపోవునని యెఱుంగవలెను.
గనుక భగవద్దివ్య లీలావిగ్రహధారణలు చేయు యోగులకు
అనఁగా సగుణధ్యానపరులకు బ్రహ్మచర్య వ్రతము ముఖ్య
ముగానుండవలెను.

ఇంకొకటివినుండు మనమునిరంతరము సేవించుచు భావిం
చుచున్నరూపములు భావనకువచ్చుచుండగాఁ గొంతవీర్య
ముపతనమై కొంతమనస్థలమందుండనేని యందున్న రూప
ములు స్ఫటవ్యాప్తిలేనిదై తెరలో బొమ్మలవలె లీలగాఁ
దోచుచుండును. అనఁగా రంగుచేఁజిత్రీకరింపబడుచున్న
కాలమందు రూపములు చిత్రీకరించుకాలమందు తుడిచిన
మొదల నేలాగున గోచరించునో యలాగేమనోదర్పణమం

ము గోచరించునని ఇది యనుభవ రహస్యము. తారక యోగికి స్వాత్మాంతరమందు తేటముగాఁ దెలియబడునని యెఱుంగవలెను. తారకయోగము సీతారామాంజనేయ మందు వ్రాయబడియున్నది. అందు చూచినస్పష్టము గాఁదెలియఁబడును.

కను॥—క॥ తారకయోగము దెలియఁగ। నేరక వేదాంతవా క్యవిచారంబుమనే। నోరంకవాదించుచుఁ జెడు। వారికి మోక్షం బుగలదె వాయుకుమారా॥ గనుక ధ్యానయోగులకు స్త్రీసాంగ త్యమునకు రాదనియనేకప్రమాణములుగలవు అందుగొన్ని యిం దుఁ వ్రాసెద॥

శ్లో॥ నసంభాషేత్ స్త్రియంకాంచి పూర్వదృష్టాంచనస్మ రేత్। తథాంచనకథయేత్తాసాం నపశ్యేల్లిఖితామపి। తా॥ బ్రహ్మతత్త్వమును బ్రహ్మరూపమును దెలియనిచ్ఛయించినవాండ్రు ముముక్షువులు ఏయువతిస్త్రీతోనైనసంభాషింపఁదగదు. పూర్వము చూచినస్త్రీనిమనస్సులో స్మరింపఁదగదు స్త్రీలయొక్క సమాచారము చెప్పఁగూడదు. చిత్రపటముల చిత్రించుచు వ్రా యఁబడిన స్త్రీనిగూడాచూడఁగూడదు. అని జీవన్ముక్తిప్రకరణమున విద్యారణ్యస్వామి వ్రాసియున్నారు. గనుక బుద్ధిమంతులు

శ్లో॥ నారీస్తనభరనాభీనివేశం దృష్ట్వామాగామోహావేశం। ఏత న్మాంసవసాదివికారం మనసివిచింతయవారం వారం॥ భజగో విందం భజగోవిందం అని శంకరాచార్యులవారును

శ్లో॥ భగాది కుచపర్యంతం సంవిద్ధిహరకార్ణవం। ఏతరంతిపునన్ త్రియంతరంతినరకంధ్రువం॥ అనినట్లుతెలంచవలెనని యువపురా తనగీత యుద్ఘోషించుచున్నది. యెందువన.

గీ॥ పొలతి దావవహ్ని పురుషుండాజ్యఘటంబు।
గలుఁగకుండరాదు కదిసె నేని।
బ్రహ్మకైనఁ గూఁతుఁబట్టక మానఁడు।
వటునికింతిపొత్తు వలదు కలదు। అని భాగవత సప్తమస్కంధమునందు నారదులచేఁ బ్రతిపాదింపఁబడియున్నది. ఇందుకు

గీ॥ పరిహాసము భాషణములు । నిరీక్షణము లోనుగాఁగ నింద్యంబులు సుం। దరులతోడుత దీని కేమని । శారదగర్భ్య వచనసూఁ శాస్త్రరుజుదతుల్ ॥

క॥ విసుమాంసాస్థిమయంబని । వనితాంగము నవ్వివేక వైఖ వముపఁగాం । చినసందుముదిదగులదా । వనికివాడివిశుద్ధి శాస్త్రిగుత్రాత్రి ॥ అని భీష్మాచార్యులవారు శాంతిపర్వంబునందు పలికియుండిరి. ఇందు నాడీశుద్ధియగునగా మనశ్శు షూద్యానాడీకంధ్రియుసు కప్పిచేయుచున్నవి. విద్యాకేతకళంకము హరించిపోవునని భీష్మాచార్యులవారు శాంతిపర్వమునందు పలికియున్నారు. గనుక ఇటువంటి బ్రహ్మచర్యవ్రతమహామహిమను యున్న శ్రీకృష్ణుడు సనకాదియోగులు శ్రీఆంజనేయులువారు, భీష్ములు, విఘ్నేశ్వరాదులు చక్కగా తెలిసియుండిరి. గనుక ధ్యానయోగులు స్త్రీసాంగత్యము నష్టహేతువని దూరముగా విడచి భగవద్బ్రహ్మములను సదా సేవించుచు భావించుచు ధ్యానించుచుండవలెను. కొందరు విగ్రహారాధన నింద్యముగా సెంచెదరు. వారికి సమాధానము ముందువ్రాయఁబడును. గనుక సోదరులారా! వినుండు. మనపూర్వులు బ్రహ్మచర్యాశ్రమమును గన్పెట్టి మనకు దైవతంత్రములు, మంత్రములు,

యంత్రములు గల్పించి మంత్ర పునశ్చరణాదులయందు
స్త్రీసాంగత్యము దూరముజేసి సాత్త్వికాహారములను గ్రి
హించుచు బ్రహ్మచర్యవ్రతముగలవారై యొకమండల
ము లేక యర్ధమండలము దీక్షగా నితర విషయములను
మనస్సునస్మరించక దైవచింతనతో నుండుమని కట్టుదిట్ట
ము జేసియుండిరి. ఇందుచే మనకు దైవసాక్షాత్కారము
గలిగి తద్ధ్యానధారణ మనంబునకుఁ భ్రమరకీటకన్యా
యంబువలె పొందంబడి పాము తనపై కుబుసంబువిడిచినట్లు
ఆహామాంసపిండ తాదాత్మ్యమువీడి మనము మంత్ర
మూర్తులమై అనఁగా రామకృష్ణాదిరూపములను దాల్తు
మని వారి తాత్పర్యము ఇందుకుసందేహముండినయెడల
శ్రీకృష్ణమూర్తి భగవద్గీతలలో ఇట్లుగాపలికియున్నాఁడు.
చూడుడు

శ్లో॥ అంతకాలేచ మామేవస్మరన్ముక్త్వాకళేబరమ్। యఃప్ర
యాతిసమద్భావం యాతినాస్త్యత్రసంశయః। తా॥ ఏమ
నుష్యుడు మరణకాలమునందు నన్నేస్మరణచేయుచున్నవా
డై శరీరమును విడుచుచున్నాఁడో యాపురుషుఁడునన్ను
పొందుచున్నాఁడు ఇందుకు నింతమాత్రము సందే
హము లేదు.

శ్లో॥ యంయంవాపిస్మరన్భావం త్యజత్యంతే కళేబరం। తంత
మేవైతికౌంతేయ సదాతద్భావభావితః। తా॥ ఓయికౌం
తేయా। పురుషులు, ఏయేదేవతలను నిశ్చలచిత్తముతో
నంత్యకాలమునందు స్మరించుచు దేహములను విడుచుచు

న్నారో వారు ఆయా దేవతల స్వరూపములను పొందు చున్నారు.

శ్లో॥ తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మరయుధ్యచ । మయ్యర్పితమనోబుద్ధిర్మామేవైష్యస్యసంశయః। తా॥ గనుకనీవు సమస్తకాలములయందు నన్నే చింతించుచు యుద్ధము చేయుము. నాయందు అచంచల మనోబుద్ధులను ఉంచితివేని నన్ను పొందగలవు. ఇందుకు సందేహము లేదు.

శ్లో॥ అభ్యాసయోగయుక్తేన చేతసానాన్యగామినా। పరమం పురుషం దివ్యం యాతిపార్థానుచింతయన్ ॥ తా॥ ఓ పార్థ! ఎవ్వఁడైతే అభ్యాసయోగముతోఁగూడుకొని యితర చింతలులేని మనస్సుతో దివ్యరూపుఁడైన మహాపురుషుని స్మరణఁజేయుచున్నాఁడో వాఁడు ఆపరమపురుషునినే పొందుచున్నాఁడు.

శ్లో॥ కవింపురాణమనుశాసితారమణోరణీయాంసమనుస్మరేద్యః॥ సర్వస్యధాతారమచింత్యరూప మాదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥ తా॥ ఆమహాపురుషుఁడు సర్వజ్ఞుఁడు, సమస్త ప్రపంచమునకు శిక్షకుఁడు సూక్ష్మమైన యణువుకంటె సూక్ష్మరూపిసమస్తచరాచరములకు కర్మఫలదాయి, చింతింపనశక్యమైన స్వరూపముగలవాఁడు అజ్ఞానలక్షణమైన యంధకారమునకంటె పరుడు॥

శ్లో॥ ప్రయాణకాలేమనసాచలేన భక్త్యాయుక్తో యోగబలేన చైవ। భ్రువోర్మధ్యేప్రాణమావేశ్యసమ్యక్ సతంపరం

పురుషముపైతిదివ్యం ॥ తా॥ దేహావసానకాలమునందు, ఆ చంచలమనస్సుతో భక్తివహించి, యోగజన్యమైన చిత్త స్థైర్యముతో, కనుబొమ్మల మధ్యస్థానమునందు ప్రాణ వాయువులను ప్రవేశింపజేసి, పైనచెప్పిన పరమపురుషుని ఎవ్వఁడు చింతించునో, అట్టియోగిపురుషుడు దివ్యో త్కృష్టమైన మహాపురుషుని పొందుచున్నాడు ॥

ఇట్లనే మఱియొక స్థలమందు పలికియున్నారు.

శ్లో॥ యాంతిదేవవ్రతా దేవాన్ పితౄన్యాంతి పితృవ్రతాః । భూతానియాంతిభూతేజ్యాయాంతిమద్యాజనోపిమామ్ ॥ తా ॥ ఇంద్రాదిదేవతలనుభక్తిశ్రద్ధలతో భజించువారు ఇం ద్రాదిదేవతలను, పితృదేవతలను నాశ్రయించినవారు పితృ దేవతలను, వినాయకాదిభూతగణములను భజించువారు భూతగణములను, నన్ను భక్తిశ్రద్ధలతో సేవించువారు న న్నే పొందుచున్నారు. అని శ్రీకృష్ణమూర్తి పలుచోట్ల పలికియుండిరి. గాన మనస్సు యేయే రూపములను భావించు చుండునో ఆయా రూపములను పొందుచుండు ననుట.

ఇందుకుముఖ్యమయిన జననమరణ రహస్యమును చక్క గా వినుండు

శ్లో॥ ... యస్మిన్ కృతిజన్మత్వాగో మరణం న్మృతమ్ । యద్ధ్యా య తేయదా యోగీతజ్జన్మతిత దోచ్యతే । ప్రాణావసానవ మయేమనోయద్విషయేస్థితిమ్ । తేనదేహేతమాశ్రిత్యతజ్జ న్మాభపతిధ్రువమ్ విస్మృత్యచైకంవిషయం గృహ్ణాతివిషయాం తరమ్ । తద్దైవమరణంతస్యపునర్జన్మతినిశ్చయః । ఇత్థంవిదినేది నేనేకజన్మసాక్షిశ్శరీరిణః । అసంఖ్యాతాతిషహోక్తానిదా

విషయవిస్మృతిః । దైనందినో హి ప్రళయో వాసనామాత్ర
శేషవాన్ । సఏవపునరుత్థానహేతుర్జన్మాంతరాప్తయే ।
కారణం చ తదజ్ఞానస్యాత్మజ్ఞానేన నాశయః । ఏతజ్జన్మర
హస్యం తే ప్రోక్తం మునిమతాంవర । తత్త్వంచమరణాఖ్యా
పికిమన్యదిహాపృచ్ఛసి ॥

టీ॥ మనోవృత్తియందేదియైననొకవిషయమును గ్రహించుటే
జన్మప్రాప్తియనఁబడును, ఆవిషయమును విడుచుటె మర
ణమనఁబడును, మనసునెప్పుడు దేనినితలంచునో అప్పుడదని
కదేజన్మము. ఈస్థూలదేహమరణకాలమున మనోగతవిష
యమేయనంతజన్మమగును. ఇట్లొకదినముననేక విషయ
ములుజ్ఞప్తికవచ్చితప్పిపోవును గాననేకజననమరణముల
య్యె. సర్వవిషయవిస్మృతిరూపంబయినదే దైనందిన ప్రళ
యంబనబడును, అప్పుడజ్ఞానప్రపంచమంతయు వాసనా
మాత్రముగ నణగియుండుఁ గాననదియే మరలలేచినే
ల్పొడుటకును జన్మాంతరమునకును కారణంబగును. ఇట్టి
అనాద్యజ్ఞానవాసనాబీజం బును బ్రహ్మాత్మైకత్వదర్శనము
చేత నాశనము చేయనదియాత్యంతికప్రళయంబను మోక్ష
మనఁదగును ఇట్లు జన్మరహస్యంబును మరణరహస్యం
బును జ్ఞానవాసిష్ఠమందు వసిష్ఠమహర్షి శ్రీరామచంద్రు
లకుం జెప్పియుండిరి గావున క్రమముక్తి నపేక్షించు సగు
ణోపాసభక్తులుగాక జన్మనివృత్తి నపేక్షించు నిర్గుణోపాస
కులు సవికల్పకవృత్తి వదలి నిర్వికల్పక సమాధినభ్యసింపవ
లసినది. అట్టి వారికి బ్రహ్మాత్మ్యసిద్ధికలుగుననుట. ఇందుకు
శ్లో॥ యంయంవాపిస్మరన్భావం త్యజంత్యంతే కళేబరమ్ । తంతమే

వైతి కౌంతేయసదాతద్భావభావితః । తా । పైనుదహరించి
న ప్రకారము దేహమును విడుచునప్పుడు జీవుఁడే యేభావ
నములను తలంచుచుండునో మరణాంతరము ఆయాభావనా
రూపములను పొందునని యెఱుంగవలెను. ఇందుకు జ్ఞాన
సంపన్నుండయిన భరతయోగి దేహావసానంబున జింకను
స్మరించి జింకరూపమును దాల్చినాఁడని శ్రీభాగవతము వ
క్కాణించుచున్నది. గనుక మనోవృత్తియే యేరూపము
లను ధ్యానించుచుండునో ఆయారూపలావణ్యములను పొం
దునని యెఱుంగవలెను. మఱియు మనస్సుయొక్క ఒక్కొ
క్క సంకల్పమే వొక్కొక్క ప్లేటుగా నెంచవలెను అనగా ద్రా
వకపుటద్దములుగా నెంచవలెనుట సంకల్పమే జన్మకు కా
రణమని పైప్రమాణముల వలన తెలియవలెను. ఇందుకులౌ
కికదృష్టాంతములుకొన్ని వ్రాసెద.

శ్లో। చతుర్థేహ్నితతస్స్నాత్వా శుక్లమాల్యాంబరాశుచిః । ఇ
చ్ఛంతీభర్తృసదృశంపుత్రంవీక్ష్యేత్పురఃపతిం॥
శ్లో। పూర్వంపశ్యేదృతుస్నాతాయాదృశంనరమంగనా । తా
దృశం జనయేత్పుత్రంభర్తారందర్శయేదతః॥

తా। స్త్రీఋతుమతియైనపిమ్మట నాలుగవదినమున స్నానము
చేసి తెల్లనివస్త్రమును పుష్పమును ధరియించి శుచిర్భూ
తురాలై పతిసమానుఁడగు పుత్రుని గోరుచున్నదై ముం
దుగ భర్తను చూడవలయును. ఏలనగా స్నానము చేసిన
తోడనేయెందుగ పట్టిపురుషుని జూచునో వానివంటి పుత్రు
నకను కాఁబట్టియుండుగా పతినేచూచునదియనిశా
స్త్రార్థము.

శ్లో॥ సంతో స్వాహురపత్యార్థం దంపత్యోస్సంగతింరహః । ఇచ్ఛే
త్తాంయాదృశంపుత్రం తద్రూపచరిత్రాంశ్చతౌ । చింతయే
త్తాంజనపదాన్ తదాచారపరిచ్ఛదా ॥

తా॥ స్త్రీపురుషులకు ఏకాంతమునందు సంగమము సంతానార్థ
మని సత్పురుషులు చెప్పెదరు. స్త్రీపురుషులు ఎటువంటి పు
త్రుని గోరెదరో వానివంటి రూపచారిత్రములను దేశముల
ను వానియాచారములను ధ్యానింపవలయును.

ఇట్లున్వరచింతామణిలో స్త్రీలయొక్క ఋతుధర్మములు
వ్రాయంబడియున్నవి.

కనుకనే మనపెద్దలు గృహస్థులయినవారు క్రీడాస్థలముల
యందు స్త్రీపురుషులు దీవకాంతులనలిధి రమ్యములయిన
కామవిగ్రహములను భగవత్ప్రతిమలను నలంకరించి నిత్య
ము సేవించుచుండుమని చెప్పియుండిరి. ఎందుకనగా సుం
దరులైన పుత్రులను, పుత్రికలను కనుటకొరకును భక్తులు
స్వప్నమందు భగవద్రూపములను సాక్షాత్కారమును
పొందుటకును సాధనములుగా చెప్పియుండిరి.

ఇంకొక దృష్టాంతమును చూడుడు.

ప్రపంచమునందు కొన్ని దేశములలో నశ్వశాలలయం
దాడగుర్రముల నుంచి వాటియొక్క ఋతుకాలమెరిగి
వానియొద్దకు సుందరములైన మగగుర్రములను గొనివచ్చి
చూపగానవి సంతసించి కామాతురతచే నవయవములు క
దలించి వీక్షించుచుండగా నశ్వకాపరులు వానిమనోరథ
ములను గుర్తెరిగి [illegible] గర్భాంతర

గా తెలుపు నలుపు పేరు రూపలావణ్యములుగల గుర్రములను వానితోఁ గలిపినప్పుడు అవి మున్ను వీక్షించిన రూపలావణ్య గుర్రములనెడు మనోభ్రాంతితో వాటి మనస్సు రంజించి వానిమనోస్థానమందున్న శోణితము శుక్లలయలతో పై వాటిశుక్లము కలసి గర్భపాతమై మున్ను వీక్షించిన గుర్రములట్టి పిల్లలను పెట్టి చూపుచున్న సంగతి యెల్లరకు దెల్లంబై యున్నది ఇట్లనే వృషభములనుం బోలి గోవులు మంచిపిల్లలనుం బెట్టునటుల వాడుకగలదుగనుక మనోదృష్టి యెట్లుండునో యట్లనే యాకర్షణగలిగి వీర్యము ప్రకాశించునని స్త్రీపురుషులు చక్కగా గ్రహించి మెలంగవలెను. ఇట్లెరింగినవారై దైవభావనలతో శ్రీహరి దివ్యచిహ్నములుగల రామకృష్ణాది ప్రతిమారూపములను సేవించుచు భావించుచు బూజించుచు తద్రూపములను మనోదర్పణముచే బాగాగ్రహియించుచు ప్రసన్నచిత్తములోఁ జిదానందులై యుండవలెనని యభిలషించుచున్నాము.

(ఇందుకు విగ్రహారాధనలాభము విదితము.)

గీ॥ రూపులేనినీకు రూఢిగా మ్రొక్కులు। రూపునిల్పి నిన్ను రుచిరభక్తి। గొల్చియుండవారికోర్కెలనిచ్చెద। వేడులాగు వాకువచ్చుఁ బలుకు ॥

వ॥ అని యుద్ధవుం డడిగిన నారాయణుం డిట్లనియె. నేను సర్వవర్ణాశ్రమంబులకు సమంబైన పూజావిధానం బెరింగించెద నాచరం, [illegible]

పులకఁగల్పించియుండు నారూపంబు లిప్పి కొందరు పూజింతురు.
కాం[illegible]శి[illegible] ప్రజత కాంచనప్రతిమాది శేషంబు లుత్తమంబు
లిట్టి నారూపంబులందు మద్భావంబు లుంచికొల్చినవారలకు నే
బ్ర[illegible]క్షంబగుదు. [illegible]కారంబున మనుష్యులకు ధ్యానంబు నిలు
వనేరదు గాన నంబరీషా! శేషంబుల నేకంబులు గలవు వా
నియందు సౌ[illegible]సారంబులు [illegible] మనోహరంబులు నైనరూ
పంబుల [illegible] వశాయిగా భావించి.
ధౌతాంబర [illegible] సనంబును దివ్యవస్త్రా
పంబులను [illegible] పూజావస్కారంబులను రాజోప
చారంబులను [illegible] నాచరించి మన
స్సంకల్పితంబులై [illegible] సమర్పించి నిత్యంబు
ను నా[illegible] పూజా[illegible] బరితుష్టిం జేసి [illegible]
బరాభరణ మాలా [illegible] దివ్యమంగళవిగ్ర
హా[illegible] దివ్య [illegible] యానందు
నా[illegible] విస్తారి
[illegible] బుచేరి మరి
[illegible] యోగంబుల నిలుపుకొని [illegible]
గావనా[illegible] మేశ్వ[illegible]
టచ్చిన [illegible] శిరంబు [illegible] దారవిం
దంబులు హృదయ[illegible] [illegible]ల్గొని పావనంబైన బదరికా
శ్రమంబున కరిగి [illegible] పరీక్షిన్నరేంద్రునకుం జెప్పి
యుండెను. గాన మనోహరములైన భగవత్ప్రతిమలను సదా
పూజించుచు, ధ్యానించుచు, సేవించుచు, భావించుచు
హృద్వీధిలో పాటిగా ప్రతియుంచుండవలెను. ఇందుకు[illegible]

బలము ముఖ్యంబని చెప్పఁగనగును. వీర్యమునకు అన్నాది
పదార్థములు ఆధారములై యున్నవి అందు సాత్వికాహార
ములు ముఖ్యములై యున్నవి, అవి ఎవ్వియన-శ్లో॥ ఆయుస్స
త్వబలారోగ్యసుఖప్రీతి వివర్ధనాస్స్నిగ్ధాః స్థిరాహృ
ద్యా ఆహారాస్సాత్వికప్రియాః। తా। సత్వగుణవంతులు,
రసయుక్తములైనట్టియు, నెయ్యితోఁగూడినట్టియు, చిరకా
లస్థాయులైనట్టియు ప్రియములైనట్టియు, ఆయుస్సు, సత్వము
బలము, ఆరోగ్యము. ప్రీతి వృద్ధికరములైనట్టి భోజనపదార్థ
ములను ఇష్టముతో నారగింతురు ఇట్లనేక రజోగుణవంతులకు,
తమోగుణులకు వారివారికిఁ ప్రీతికరములైన యాహారములు
చెప్పఁబడి యున్నవి, ఇందు సాత్వికపదార్థములు యోగులకు,
పక్వాంత సహకారులనియు ఇతరపదార్థములన్నియు వి
ఘ్నకారకములనియు యోగులకు నాహారాదినియమంబులు చెప్ప
బడియున్నవి. అనేకొన్ని యిక్కడ వ్రాసెద. శ్లో॥ అజాది
మాంసదధి తక్రకులుద్ధకోల పిణ్యాకనాంగులశునాద్యమప
థ్యమాహుః। గోధూమశాలియవశోభనసాత్వికాన్నము
ద్గాది దివ్యమదకంచ మునీంద్ర పంథ్యమ్॥ అని హఠప్రదీపికవ
క్కాణించుచున్నది. ఇట్లనె యోగికి భోజనివత్తు గూ
డానుద్ఘోషించుచున్నది. శ్రు॥ యోగవిఘ్నకరాహారం
వర్జయేద్యోగవిత్తమః। లవణంసర్షకంచామ్లముష్ణరూక్షం
చతీక్ష్ణకం శాకంజాతంరామఠాది వహ్నిస్త్రీపథసేవనం। ప్రా
తస్నానోపవాసాదికాయక్లేశాంశ్చవర్జయేత్। అభ్యాసకా
లే ప్రథమం। శస్తక్షీరాజ్యభోజనంగోధూమముద్గశాల్యన్నం
యోగసిద్ధికరంవిదుః। తతఃపరంయథేష్టంతుశక్తస్స్యాద్యోగయు

ఘాంచశేయుదేష్ట ధారణాద్వాయోసిద్ధేత్కేవలకుంభకః॥ స
మకరసవంతములైనసాత్వికాహారములుగ్రహించుచునిర్మల
వీర్యులైనిత్యము భగవత్ప్రీతిమారాధన యుమానసికారాధ
నయుంజేయుచుమనోహరములైన రామకృష్ణాదిరూపములను
సేవించుచుతద్రూపధారణగలవారై ప్రకాశించవలెనుట
గనుకఆహారనియమము ముఖ్యముగానుండవలెను, ఆహారని
యమములేనియెడలచిత్తనిర్మలత లేనివారై వీర్యపతన హేతు
లైనపనులు గలిగిచిత్తమనంగా దుర్వృత్తులుగల వారైవీ
ర్యపతనచేతస్థూలమ్యైదరని యెరుంగవలెను.

ఏలయనమనము భక్షించుపదార్థములలో ఉష్ణపదార్థ
ములనియు శైత్యపదార్థములనియు, ఉష్ణశీతమిశ్రితప
దార్థములనియు సృష్టియందు సృజింపంబడియున్నవి. అం
దువారివారితత్వమునుదెలిసికొని యందుకుగినపదార్థము
లనుమాత్రముచ్చుకొనవలెను ఎట్లన కారకశరీరులుచలువ
పదార్థములను, వాతశరీరులు ఉష్ణపదార్థములను సమశీ
తోష్ణులు మిశ్రితపదార్థములను గ్రహించవలెనటకిందు
వలనధాతువులురక్తముశుభ్రతగలవై శరీరమందు కాలుష్య
ములేనినిర్మలవీర్యముచక్కబడినందువలనమనోహరము తై
జస్య తేజోరూపములనునాకర్షించనౌనని యెరుంగవలెను.

గనుకమనచేభక్షింపబడినఅన్నాదిపదార్థములు పైజెప్పిన
ప్రకారము జనరవహ్నిచే పచనమైనందునసారాంశమువీర్యమై
ఆపీరముమనోస్థలమందుంజేరిమనోరూపమైవెన్నవలెను, నాశికే
శఘృతమువలెను కర్పూరమువలెను, కాంతివంతముకలిగియున్న
దని యెరుంగవలెను

గనుక నారికేళఘృతమును శీతవాతము ఘనీభవింపజేసిన
ట్లు చలువపదార్థములు వీర్యమును ఘనీభవింపజేసి మనో
స్థిరతఁ జక్కఁజేయుచుండును. ఇదియుంగాక స్వప్నముగా మం
చినుంచి స్వప్నములను జనింపజేయుచుండుననుట.

రెండు-ఉష్ణపదార్థములు వీర్యమును కరగించి పాదరస చల
నమువలె చిత్తచలము గలిగించి వీర్యపతనహేతువులై వి
శేషదుష్టస్వప్నములను గలిగించుచుండుననుట.

మిళితపదార్థములు సాధుగానుండి మంచిగాను చెడుగాను
స్వప్నములను గలిగించుచుండునని యెఱుంగవలెను పదార్థ
వికారము మనోవికారమై ప్రకాశించునని తాత్పర్యము.

ఇంతకుఁగంజాయి మొదలైనపదార్థములు సాక్ష్యము. గ
నుక భగధ్యానపరులు సాత్వికాహారములు తరచు పుచ్చుకొ
నుచు స్త్రీసాంగత్యము త్యజించిన యెడల దైవప్రసన్నతయు
బ్రహ్మానందసుఖము బడయఁగలరని తాత్పర్యము.

శ్రు॥ అనిమధ్యానసానేషు దుఃఖాపర్వమిదంయతః । స్త్రీంత్య
క్త్వాజగస్త్యక్తంజగస్త్యక్త్వాసుఖీభవేత్॥

అని మహావాక్యరత్నావళి వర్ణించుచున్నది.

కనుక స్త్రీలసాంగత్యము ధ్యానపరులకు నష్టహేతువని అనఁగా
యోగవిఘ్నకారణమని యెఱుంగవలెను. ఇందుకు విశ్వా
మిత్రాదులె సాక్ష్యము. గనుక బుద్ధిమంతులు జాగ్రతకలిగి
మెలంగవలయును.

ఇందుకై కొందరికి సందేహమంకురించవచ్చును.

అనఁగా మున్ను ప్రసిద్ధికెక్కియున్న ఋష్యాదులు, శుకలియు
గమాందనాము దేవకీప్రసాదులు ధర్మపత్నీయుతులై సంతా
నముఁగొరకు క్రీడావినోదములుగలవారై యుండియు దైవసా
క్షాత్కారము బ్రహ్మానందసుఖము పొందియున్నట్లు, తెలి
యవచ్చుచున్నదే స్త్రీసాంగత్యముఁ పూర్ణముగా నష్టహేతువ
ని దైవసాక్షాత్కారముకలుగదని మీరు చెప్పఁజొచ్చినా అనిన
పైమహనీయులవలె వీరునుపరివర్తించు నెడల స్త్రీసంభంధ
మున్నను నష్టము లేదనుట. అట్టివారి పరివర్తనగొంచెము
వినుండు.

## గృహస్థ బ్రహ్మచర్యము-

స్త్రీసంభోగము లేకయుండుట మనస్సునందైనను
స్త్రీలమీఁద గోరిక లేకయుండవలయును. భార్యకల
వాఁడయ్యేని ఋతుకాలములయందు మాత్రమామె
తోఁ గ్రీడించి తృప్తిఁబొందువాఁడు బ్రహ్మచారిగానే యె
న్నఁబడును. దోషములు కాయికదోషములనియు, వాచిక
దోషమనియు, మానసికదోషమనియు, మూఁడువిధములు
అందు కాయికము–అన్యస్త్రీని ప్రత్యక్షము గఁబొందుట
కాయికదోషము; పైచెప్పినప్రకారము అన్యస్త్రీవిగోరుచు·
నన్యస్త్రీలతోడి సంభాషణమునకు సంతోషించుచు,
వారిపొందులభింపకపోయెనేయెట్లు సమకూడునని మిత్రు
లతో నాలోచించుచుండుట వాచికదోషము మానసికము–
అన్యస్త్రీలను వలచి వారికొరకై మనసునఁబరితపించుచు
నెవ్వరికిందెలియనీయక లోలోపలకృశించుచుండుటమానసి

కదోషము. తనభార్యకాక తక్కిన స్త్రీలందఱు తల్లులని యు
దాను వారికుమారుఁడనియుఁ దలఁచుచు స్త్రీలమీఁదికోరిక
తప్పించుకొనవలయును. ఋతుకాలము—బహిష్ఠైనది మొద
లు పదునాఱుదినములు. అందు మొదటి నాలుగుదినములు
పదునొకండవదినమును, పదుమూఁడవదినమును నిందిత
ములు, అష్టమి, ఏకాదశి, చతుర్దశి, పూర్ణిమ అమావాస్య
సంక్రాంతి, వ్రతదినములు సూతకదినములును నిందితము
లు, కావున నీదినములయందు స్త్రీసంపర్కముకూడదు
పానదీపమనిముద్దుఁబెట్టుకున్నచో మూఁతికాలును. అట్లేస్వ
భార్యయైనను ఋతుకాలములయందుతప్ప తక్కినకాల
ములయందు స్త్రీసంభోగముకూడదు శ్రాద్ధమందుభుజిం
చిన బ్రాహ్మణుఁడు తనభార్యకోరినను నాడుసంపర్క
ము చేయగూడదు. ఋతుస్నానము చేసిన మూఁడుదినముల
కుఁ లోపలఁ గామాతురుఁడైయుండినను రమింపగూడదు.
ఒకపక్షమునందుఁబవళించుటయును గూడదు. ప్రాతఃకాల
ముఁపగలు, అర్ధరాత్రులయందును. సంధ్యాకాలముల
యందునురమింపగూడదు. దితిసంధ్యాకాలమున కశ్యపుని
తో బలాత్కారము గరమింపహిరణ్యకశిపుఁడు హిరణ్యా
క్షులు సంధ్యాకాలదోషముచే అతిక్రూరులైరి. కనుక సం
ధ్యాకాలమందుసంగమముకూడదు రాత్రికాలమందుస్త్రీసం
భోగముఁకూడును గాని పగటఁగూడదు. శ్రు॥ ప్రాణావా
ఏతేస్కందన్తి యేదివారత్యాసంయుజ్యన్తే బ్రహ్మచర్యమే
వతద్య ద్రాత్రౌరత్యాసంయుజ్యన్తే ప్రశ్నోపనిషత్
అట్లుకానియెడ నాలుగవదినమునకుఁగా స్నానదినమున

తమింపఁగా నిల్చినగర్భమందలి శిశువల్పాయువునుదరిద్రి మునుబొందును. పదునాల్గవదినమున నిల్చినగర్భమధర్మ మందిచ్ఛగలయాడశిశువును బొందును. పదయూడవదిన మున నిల్చినగర్భమునవర్ణసంకరురాలగు కూతురుకలుగును. ఇదినిశ్చయము. ఉపరతివలన నిల్చినగర్భము స్త్రీసౌఖ్య యాకారచేష్టలుగల నపుంసకునిబొందును! లేకున్నఁబురు ష చేష్టలుగల స్త్రీయైననిలుచును. అనుమానములు మిగిలి న గర్భిణిస్త్రీని రమింపఁగూడదు. ఈబ్రహ్మచర్యనియమ మును సమస్తమైనవారును జరుపవలయును.

ఇవి గృహస్థబ్రహ్మచర్యవ్రతనియములు ఈప్రకారము మున్ను శ్రీరామచంద్రుఁడు, సత్యవంతుఁడు, హరిశ్చంద్రాదు లుమనగోత్రఋషులు, శ్రీరామదాసు కబీర్దాసాదులుమొదలగు చ క్కగానాచరించి మంచిమంచిసంతానమును పొందియుండిరి ఏకపత్నీబ్రహ్మచర్య నియములులేనివారై అన్యదారులవల మున్ను కొందరు కామరోగపీడితులై కృత్యాకృత్యవివేకహీనులై లోకనిందితులై చాలామంది గ్రంథములయందు ప్రకటింపబ డియున్నారు వారిలో కొంతమంది నిందపొందుచున్నారను చక్కగాజూడుము.

అహల్యకై, ఇంద్రుడును; తిలోత్తమకై, సుందో పసుందులును; మేనకకై, విశ్వామిత్రుడును; మాంధాతపు త్రికలకై, సౌభరియును; ప్రమోచనకై, కండుమహా మునియు; శర్మిష్ఠకై, యయాతియును; రతీదేవికై, శంబరుం డును; తారకై, చంద్రుడును, శచీదేవికై, నహుషుడును

సీతాదేవికై, రావణుండును ; కులనాథపుత్రికలకై, వాయు
దేవుడును ; ద్రౌపదికై, సైంధవకీచకులును ; దమయంతికై,
పుష్కరకలికిరాతకులును; సత్యవతికై యుగాంధుడును ;
ఊర్వశికై, పురూరవుడును ; కైకకయి, దశరథుడును ;
మునిసతికై, యుత్తానపాదుడును ; ఋషిపత్నులకై, అగ్ని
దేవుడును ; శైబ్యకయి, వానఘుడును ; చిత్రాంగికై,
రాజరాజనరేంద్రుడును, ఇంకాపెక్కువనితలకొరకు పెక్కం
డ్రనుకామాంధులై చెడిపోయిరి.

హిందుస్తాని రాగం—రూపకతాళము.

మాయదాటనెవరికిరమయ్య, శ్రీకృష్ణనీమ ॥మా॥య॥

1 తోయజారి, తారనుజూచి, తొలఁగనిమోహముచెంది,
కాయలేదశాపమునను, భవ్యదివ్యమయినకళలు ॥మాయ॥

2 నాడుగౌతముసతిని, నారినంగమూననేగి, కీడునొందెనమ
రపతియు నీశరాయనోపదాయ ॥మాయ॥

3 నారదుండుగోపికా, నారులదుభ్రమకలిగి, కోరగాను
స్త్రీజన్మము, కూడనెత్తవలసివచ్చె ॥మాయ॥

4 రావణుండుమునువుమహా, లక్ష్మికై నాగియుండెరామ।
ఖావపడుండైతుదకు, భగ్నమొందలేదనాథ॥మాయ॥

5 ధరణీసుతైన వలుని, దారనుగాంచి చెరపదలచి, శిర
ముకగిలిపోయచచ్చె, శ్రీగోషద్దావపోవ ॥మాయ॥

6 ఇంకనెందరోబుధులు, నీరీతిచెడిరిగాన, పొంకముతో
సిస్మేలుని, పాడగాంచుచుందుమయ్య ॥మాయ॥

శ్లో॥ దైవీహ్యేషాగుణమయీ। మమమాయాదురత్యయా।
మామేవయేప్రపద్యంతే। మాయామేతాంతరంతి తే॥ అని

శ్రీకృష్ణపరమాత్మునికి యుండుటచే నీవ్రాగము జంతరు
మే. సాగ్నానము వ్యాఘ్రునిపార్థించి తనబ్రహ్మచర్యపు చక్క
గా పాలించినాను. సోదరులారా ? శ్రీబారణినుండు
శ్రీ... గురు శైబుఃనందు శ్రీనువామభువాను కాంచి
నగి... ల్లూర వెకటాద్రిస్వామియు పైచెప్పిన
సు... గురువులయిన బుషిపుత్రులవలె చక్కని బ్రహ్మ
చర్య ప్రతిష్ఠను తెలియుబడు చున్నయది ఇట్టి
మహనీ... లిన్పుడగుగా నున్నారు. కావున
మనుబుష్యాదులు మొదలైనవారు. చతుర్విధ
వర్ణ ... లై అనంగా, శ్లో॥ బ్రహ్మచర్యరతిశ్శాంతో గురు
దేవాగ్నిపూజకః । భస్మకాషాయసంపన్న బ్రహ్మచారీచ కీర్తితః
అని గురుదేవాగ్నిపూజాపరులై బ్రహ్మచర్యముతో యో
గసిద్ధిఁబొంది తదనంతరము తమపితృదేవతలహితముకై
గురువాజ్ఞవడసి గార్హస్థ్యధర్మమునలభిరమించినప్రవర్తనతో
(అనఁగా బ్రహ్మయజ్ఞమందు చెప్పినవిధిగా) సంచరించుచుప
ర్వకాలములవిడిచి పత్నిఋతుకాలముగన్పట్టినస్వదారతోరమిం
చుచుమంచిసంతానముగోరుచున్నవారై, శ్రు॥ అపుత్రస్య
గతిర్నాస్తి అని । వంశపావనుడయిన అర్ధుకొరకు యీ
ప్రకారము । మత్తకోకిల । శ్రీపయోంబుధిపన్నవించెదనాకు
పుత్రునివర్గుణా । నీకయుక్తుని నీదుభక్తుని నీచభోగవిరక్తునిన్
న్నాకునిచ్చితివేనిదానమనఃప్రయోజనమురంజిల్ల । లోకనా
యకధర్మసన్మనిలోకవార్థిసుధాకరా । అని సానందవ్యా
సిందుర్లలవారితండ్రివరమశివునిగోరినట్లుమనసుదైవమును,
గోరుచు, సత్సంతాన్నపొందితమవాతలిరిగివావప్రస్థాశ్రమప్ర

రులైపూర్వమునభ్యసించిన యోగముపరీక్షించుకొని అందు
పైయతిధర్మమునవలంబించి పరమపదము కరతలామలక
ముగా నొందియుండిరి.

గనుక అట్టివారునదాబ్రహ్మచారులనియెఱుంగవలెను ఇం
దుకుప్రమాణములువినుండు.

క॥ శాంతిలనంగరినామర । గాంతంబుగ బరిహరించుటదినే
లొండే । చింతయువిజభాగ్యవ్రత । సంతుష్టినిఁకెందబ్ర
హ్మచర్యంబయఘా । ఇందుకు.

ఉ॥ సదోపవాసియునదాబ్రహ్మచారియునమాంసభోజియువిఘ
నాశముందువు నమృతాశియునవ్యాప్యంమను గావలయుఁద
త్స్వరూపంబులెట్టివనిన ।

సీ॥ ఇరుప్రొద్దుగుడుచుట నెననడఁగుడునకయుఁడునాతండు స
దోపవాసి । ఋతుకాలమునవాత్మసతియందు రతినల్పు భ
వ్యశీలుఁడుసదాబ్రహ్మచారి । దేవపిత్రతిథిపూజా విధులందు
మిగులినంజాపుజుషుఁడ మాంభోజి । తనయట్లుప త్రికాడు
మభుజంపభుజించునంచితాత్ముఁడువిఘనాశనుండు । భృత్య
వర్గంబులుగుడిచినపిదపఁగుడుచు । నాతఁడుదమృతాశిదివసం
బునందునిదుర । తానివుణ్యుఁడవ్యప్పుఁడిపాలములకును ।
పాధికవ్రతములుదేహబాధకములు ।

అని శాంతిపర్వతరుపందు పంచశిఖునిచేపలుకంబడియు
న్నవి. గావున శ్లో॥ విప్రేశేషుధనందత్వాం స్వదారేషుత
యుర్వసం । స్వాదుకార్యహతప్రోహ్యాం శేవశ్శతిమాశ
వం । అని పాండవగీత వక్కాణించుచున్నది.

కనుక వివాహితులు (అనగా ధర్మపత్నీయుతులు) పైజె
ప్పిన ప్రకారమునంచరించునెడల వీర్యనష్టమంతగా నుండ
నేరదనియునందుచే దృఢవీర్యులై జనకాదులవలె బ్రహ్మా
నందసుఖము పొందఁగలరనియు మనపూర్వులు నాలుగా
శ్రమములు కల్పించిమన వీర్యలాభమునుఁ జెడకుండనివావ
రములకు సమగుణ్యముగా నడిపించియుండిరి. అదియెరింగి
వామదేవాదిమహానుభావులు మనోబలమునకు తగినసాత్వి
కాహారములు గ్రహించుచు దృఢవీర్యులై మనోహరము
లైన రామకృష్ణాదిరూపములను మనస్సుచేనాకర్షించుచు
హృత్పుండరీకమందు సేవించుచుండిరి. గృహస్థబ్రహ్మచ
ర్యమునందు ఇంకొకబ్రహ్మచర్యము అనగా వజ్రోలి అ
మరోలి సహజోలి యనుయోగములు స్త్రీపురుషులు కలసి
చేయునవియై యున్నవి. యూర్ధ్వరేతస్క బ్రహ్మచర్యవిధి
యుచేరినవియైయున్నవి. వాటిని శ్రీకృష్ణపరమాత్మ గొ
ప్పఋషీశ్వరులగు ప్రచ్ఛన్నగోపికలద్వారాచూపియుండిరి.
వారీవలెపూర్ణప్రజ్ఞాన వైరాగ్యవంతులున్నచో వాయుధా
రణానిశ్చల చిత్తవృత్తియుగలవారై పైయోగములను వ్య
దారులతో చేయవచ్చుననుట ఈయోగములు శ్రీయాదిశం
కరులు పరకాయప్రవేశముజేసి అనగా అమరకభూపాలుని
దేహములోప్రవేశించి వానిపెద్దభార్యవలన కామశాస్త్రము
ను సమగ్రముగా గ్రహించి యామెకు పరలోకసాధన
మైన ఆవజ్రోలియోగములనుగూడా జెప్పి రాజదేహము
ద్వారాయామెతో రమించి ఊర్ధ్వరేతస్కులయి యుండి
గావిడుదలైపవిత్రమయిన తనపూర్వపుయతి దేహమును ధ

రించినవారై మహాయతీశ్వరులయి ప్రకాశించియుండిరి. ఇది పరమరహస్యము అందరికిని దెలియనిది. ఇట్టిబ్రహ్మచర్యవిధులు శ్రీకృష్ణదేవులుకనిపెట్టియక్కడది విధ్యుక్తమోనక్కడక్కడ నదిచక్కగా నడిపించినవారై భీష్మాదులచేతను సనకాదులచేతను శ్రీకృష్ణపరమాత్మ యోగయోగీశ్వరులనియు, అనాదిబ్రహ్మచారులనియు, యస్ఖలితబ్రహ్మచారులనియు, పైటిలుబొంది గ్రంథములయందు ప్రకాశించియుండిరి.

ఓంతత్సత్.

శ్రీగురుభ్యోనమః

శ్రీకృష్ణమూర్తివారి యనాది బ్రహ్మచారిత్వము యస్ఖలిత బ్రహ్మచర్యవిమర్శనము చూడుడు.

ఆర్యులారా! ఇది యణిమాదియోగసిద్ధులు నానంగు చక్కనివివరము.

అణిమాదియోగసిద్ధులనగా అణుప్రమాణమైనప్రాణులయందణుప్రమాణుఁడైయుండుట అణిమ. బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివ, మాయాండంబులకంటె పెద్దవాఁడగుట మహిమ. బహ్మాండముకంటె భారమైయుండుట గరిమ. మేరువువంటి బరువుకలిగియుండి దూదియొక్క లేశమువలె తేలికయైయుండుట లఘిమ. ఇష్టపదార్ధముల లభింపఁ జేసికొనుట ప్రాప్తి. గగన గమనాదిసిద్ధిప్రాకామ్యము. సూర్య చంద్ర మహేంద్ర ఉపేంద్ర ప్రముఖ దేవ

తలను కార్యములయందు నియమించుట ఈశత్వము. సక లజంతువుల వశముఁజేసికొనుట వశిత్వము. ఇవికలుగుననుట.

ఈశ్లోకమునందు శ్రీకృష్ణమూర్తి వారనాదిబ్రహ్మ చారులనియు, అస్ఖలితబ్రహ్మచారులనియు, ప్రసిద్ధియున్నం దున వాటినిజమెట్టుంగక యనేకు లనేక విధములుగా వాదు చుండుటచే నిజమైన వాని తాత్పర్య మిందు వ్రాయుచున్నా ను. సజ్జనులయినవారు నాయభిప్రాయమును జక్కఁగావిమ ర్శింతురుగాక.

శ్లో॥ బ్రహ్మభావేమనశ్చారం బ్రహ్మచర్యం పరంతపః

అని గీతారహస్యములో చెప్పియున్న ప్రకారము శ్రీ కృష్ణమూర్తివారుతన యథార్థస్వరూపంబైన సచ్చిదానం దపరబ్రహ్మమునందు మనస్సు నిల్పి సదాబ్రహ్మమునందె మన స్సును సంచరింప జేయువారుగనుక సనాదిబ్రహ్మచారు లని పెద్దలచేఁ బ్రసిద్ధిగాంచియుండిరి.

2. ఇంక నస్ఖలితబ్రహ్మచర్యమనఁగా స్ఖలనమనగా జాఱుట, అస్ఖలనమనఁగా జాఱకుండుట. అనగా మనస్సుస్వస్వరూపంబ యిన బ్రహ్మస్వరూపమునుండి జాఱి ప్రపంచాభిముఖమయి మ నసవలె ప్రవర్తించుట. అట్లు బ్రహ్మమునుండి చిత్తస్ఖలనము లే నివారుగనుక శ్రీకృష్ణమూర్తివా రస్ఖలితబ్రహ్మచారు లని ప్రసి ద్ధియున్నారు. కనుక శ్రీకృష్ణాదుల చిత్తవృత్తి,

శ్లో॥ నిమిషం నిమిషార్ధంవావృత్తింబ్రహ్మమయీంవినా!
తథాతిష్ఠంతిబ్రహ్మజ్ఞా స్సనకాద్యాశ్శుకాదయః॥

అని శంకరయతీంద్రాదులచే వ్యాఖ్యానింపఁ బడియు
న్నది. 'బ్రహ్మచార్యంమేము భామలంటామని బహుగర్వ
పడుదురేవోరామ! ఆత్మకంటెనన్య మేమియెఱుగకున్న! నది
బ్రహ్మచర్యమేవోరామ॥ అనిస్త్రీలు వశిష్టవాక్యములు పాడు
చుండిరి.

మఱియు, శ్రీభాగవతమునందు, శరత్కాలంబున నె
న్నఁ డింద్రియస్ఖలనంబుసేయక గోపికలతోడ రమించె, నని
చెప్పియుండుటవలన ఇంద్రియశబ్దము వీర్యపరముగానుఁ మనః
పరముగాను జెప్పవలసియున్నది. ఇందు ముందు మనఃపర
ముగా విచారింతము. మనఃపర మెట్లనగా :—

1. శ్లో॥ ఇంద్రియాణాంమనశ్చాస్మి॥ అని భగవద్వా
క్యము.

2. శ్లో॥ ఇంద్రియాణాంమనోనాథ॥ అనిహఠప్రదీపిక.

గీ॥ మఱియు సర్వేంద్రియములకు మనసురాజు॥

అని సదానందయోగి వచనము ఉండుటచే నిచ్చట శ్రో
త్రతమంబైన మనసేంద్రియమును శ్రీకృష్ణమూర్తివారు పై
చెప్పిన ప్రకారము స్వస్వరూపం బైన బ్రహ్మమునుండి జాఱనీ
యకుండ నాట్యరంగమునందు నటవేషునివలె గోపికా బృంద
ముతోఁ క్రీడించినారని యభిప్రాయము. ఇందులకు లోకము
నందు మనోనిగ్రహమనియు, ఇంద్రియనిగ్రహమనియుఁ దెలు
పువాక్యము లోకేవదార్థమునకర్థమని, అనఁగా మనఃపరమని

పలుతావులయందు గ్రంథకర్తలచే వ్రాయంబడియున్నది. కనుక నిక్కడ శ్రీకృష్ణుల చిత్తము స్వస్వరూపంబైన పరబ్రహ్మయత్తచిత్తమని తెలుపుచున్నయది.

2 ఇంక నింద్రియశబ్దము వీర్యపరముఁజేసి నిలుపుటెట్లన్న వినుండు.

గీ. అత్రిముని యింద్రి దైవత్యమని జనులకు
దెలిపె నదికారణముగ నింద్రియమనంగ
బరగుఁజూవె శుక్లబీజంబు పరమమెల్ల
ధాతువులకది విమలత్రిపు దానివిధము.

అని శాంతిపర్వము పలుకుచున్నది. కనుక నే శ్రీకృష్ణులు మహాయోగనిపుణులయి యోగశిఖోపనిషత్తు, యోగచూడామణ్యుపనిషత్తు, ధ్యానబిందూపనిషత్తు మొదలైనవానియందును, హఠప్రదీపికాదులందును చెప్పియున్న వజ్రోలి, అమరోలి, మొదలగు యోగములు గోపికలద్వారా చూపియున్నారని శ్రీధరులు శ్రీభాగవతవ్యాఖ్యానమునందు చెప్పియున్నారు. ఏలయన, ఈయోగములు స్త్రీపురుషులు బిడానందముతోఁగూడి చేయునవియైయున్నవి. ఎట్లన:—

శ్రుతి॥ యోనిమధ్యే మహాక్షేత్రే జపాబంధూకసన్నిభం। రజోవసతి జంతూనాం దేవీతత్త్వం సమాహితం॥ రజసారేతసోయోగ ద్రాజయోగ ఇతిస్మృతః॥ అణిమాదిపదంప్రాప్యరా

వతేరాజయోగతః । అని యోగశిఖోపనిషత్తు వక్కాణించుచున్నది.

కనుక, ఈరాజయోగరహస్యము చక్కఁగఁ దెలిసి క్రియించినారని యెఱుంగవలెను. అదెట్లనఁగా:—

శు॥ బిందుశ్చరతినోయస్య కామిన్యాలింగితస్యచ। యావద్బిందుస్థితోదేహేతావన్మృత్యుభయంకుతః ॥ యావద్బద్ధానభోముద్రాతావద్బిందుర్నగచ్ఛతి ॥ గళితోపి యథాబిందు స్సంప్రాప్తేయోనిమండలె । వ్రజత్యూర్ధ్వంహఠాచ్ఛక్త్యా నిబద్ధో యోనిముద్రయ । సఏవద్వివిధోబిందుఃపాండరోలోహితస్తథా। పాండరంశుక్లమిత్యాహుర్లోహితాఖ్యం మహారజః । విద్రుమద్రుమసంకాశం యోనిస్థానేస్థితంరజః । శశిస్థానే వసేద్బిందు స్తయోరైక్యం సుదర్లభం । బిందుశ్శివొరజశ్శక్తిర్బిందురిందూరజోరవిః । ఉభయోస్సంగమాదేవప్రాప్యతే పరమంవపుః । వాయునాశక్తిజాతేన ప్రేరితంఖేయదారజః । రవినైకత్వమాయాతిభవేద్దివ్యవపుస్తథా । శుక్లంచంద్రేణసంయుక్తం । రజస్సూర్యసమన్వింతం । ద్వయోస్సమరసీభావం యోజానాతి సయోగవిత్। అని ధ్యానబిందూపనిషత్తు వక్కాణించుచున్నది. ఇట్లుగానె యోగచూడామణ్యుపనిషత్తును నుద్ఘోషించుచున్నది.

శు॥ నత్యస్యత్రీయలేబిందుః కామిన్యా లింగితస్యచ । యావద్బిందుస్థితోదేహేతావన్మృత్యుభయంకుతః । యావద్బ

ద్ధానభోముద్రా తావద్బిందుర్నగచ్ఛతి । జ్వలితోపియథాబిం
దుస్సంప్రాప్తశ్చహుతాశనం । వ్రజత్యూర్ధ్వంగతశ్శక్త్యానిరు
ద్ధోయోనిముద్రయా । సపునర్ద్వివిధోబిందుఃపాండరోలోహి
తస్తథా । పాండరంశుక్లమిత్యాహుర్లోహితాఖ్యంమహారజః
సింధూరవ్రాతసంకాశం, రవిస్థానస్థితంరజః। శశిస్థానస్థితంశు
క్లంతయోరైక్యంసుదుర్లభం । బిందుబ్రహ్మారజశ్శక్తి బిందురిం
దూరజోరవిః । ఉభయో సంగమాదేవప్రాప్యతేపరమంపదమ్ ।
వాయునాశక్తి చాలేన ప్రేరితంచయథారజః । యాతిబిందుస్స
దైకత్వంభవేద్దివ్యవపుస్తథా । శుక్లంచంద్రేణసంయుక్తం, రజ
స్సూర్యేణసంగతం । తయోస్సమరసైకత్వంయోజానాతిసయో
గవిత్ । అని చక్క గావ్రాయబడియున్నది. యావద్బద్ధానభో
ముద్రా॥ అనేదానికి తా॥ (భద్రాసనముపై ఖేచరీముద్రయనుట)

ఇందుల రహస్యార్థము శ్రీహఠప్రదీపికలో వివరించియు
న్నారు. అంతయు చూడవలెను. గ్రంథవిస్తరభీతిచేనిందు పొందు
పరచలేదు.

మఱియు యీ వజ్రోళి యోగసాధనములు హఠప్రదీపి
కలో స్వాత్మారామ మునీంద్రులచే బరమపవిత్రమయినవనియు,
సుఖతరమయినవనియు ఇహపరలోకముక్తులకు సాధనమయినవ
నియు, స్త్రీపురుషు లభ్యసించుటకును మనోదార్ఢ్యమునకును
అభ్యసించుటకు సులభసాధనమయినవనియు, మనోహరమయిన

వయిశృంగారభూయిష్టమయియానందదాయకమయినవయియు న్నవని వ్రాశియుండిరి, శ్రీకృష్ణమూర్తి వారియోగములు శ్రీసాందీపమహర్షివలన దెలిసినవారై వాటిని తానుమాత్రమే యాచరణకు తెచ్చినవారై శరత్కాలరాత్రులయందు బృందావనమందు గోపికారమణులతో యీవిధముగా శ్లో॥ అంగనామంగనామంతరేమాధవం, మాధవం మాధవంచాంతరే నంగనా। ఇత్థమాకల్పితే మండలె మధ్యగాసంజగావేణునాదేవకీనందనః॥ అని పరిచ్ఛన్నగోపికలును తానును రాచక్రీడావినోదముగావించి యుండిరి. అనగా గోపికలు పరిచ్ఛన్నబుషాళ్లు కృష్ణులు బోధానంద గోవిందయోగయోగీంద్రులుగావున ఈఉభయాళ్లులు యీవజ్రోళ్యాదియోగములచే ఊర్ధ్వరేతస్కులై బ్రహ్మచర్యమునుజూపుచు యతీసూదిసిద్ధసాధనములు అనేకములు లోకమునకు పరిచర్యించియున్నారు. ఇందుకు శ్రీభాగవత దశమస్కంధమునందుచూడుడు. రాచక్రీడావర్ణనములో (శరత్కాలంబున వెన్నెలడించిన యస్కలరంగు సేయుక గోపికలతోరమించె) నని శ్రీపోతరాజుగారు వ్రాసియున్నారు. ఇదియందరకు సాధ్యము యునదికాదు. వారు యోగయోగీశ్వరులుగావున పరస్త్రీలుగానున్న గోపికలతో వజ్రోళియోగసాధనములచే క్రీడించుచు ఊర్ధ్వరేతస్కులై శాస్త్రసమ్మతమయిన వజ్రోళి బ్రహ్మచర్యమును కనపర్చియుండిరి. యీసంగతి యంతరార్థము తెలియక కొందరు ఆధునికనవ నాగరికులు శ్రీకృష్ణులు జారుడనియు

ధర్మవిరుద్ధముగా నడిచినారనియు పోఖరీయని నుడువుచున్నారు. వారివ్యూహాలు తప్పులనుట. ఇంక స్వస్త్రీలుగానున్న శ్రీరుక్మిణ్యాదులయందు వీర్యవ్యయానానంద రతి సల్పినవారై ప్రద్యుమ్నుడు మొదలయిన పుత్రసంతతి గలవారై (అపుత్రస్య గతిర్నాస్తి) అనే లోకవిరుద్ధవాక్యమునకు లోబడనివారై గృహస్థ బ్రహ్మచర్యముతో క్రీడించినారనుట. కనుకనే బ్రహ్మవేత్తలలో బ్రహ్మచర్యవిధులలో శ్రీకృష్ణమూర్తివారు అగ్రగణ్యులనియు యస్థలిత బ్రహ్మచారులని కీర్తిలుపొందియున్నారు. కనుకనే శ్లో॥ కృష్ణాభోగీశుకస్త్యాగీనృపౌజనకరాఘవౌ। వసిష్ఠ కర్మనిరతః పంచైతేజ్ఞానసత్తమాః॥ అనిపెద్దలు పలికియుండిరి.

ఇంక వజ్రోలిపరమార్థ రహస్యమువినుండు.

హఠప్రదీపిక.

శ్లో॥ స్వేచ్ఛయా వర్తమానోపి। యోగోక్తైర్నియమైర్వినా।
వజ్రోలింయోవిజానాతి సయోగీసిద్ధిభాజనమ్॥

తా॥ ఎవడు (ఏలభ్యాసి) వజ్రోలిముద్రను విశేషముగా స్వానుభవముచేత దెలియుచున్నాడో, ఆయోగియోగశాస్త్రములందు చెప్పబడిన బ్రహ్మచర్యాది నియమములు లేక స్వేచ్ఛగానుండినను అణిమాదిసిద్ధులకు పాత్రుడు. (అణిమాద్యష్టైశ్వర్యములు గలవాడగుచున్నాడు) ఇందుకు శ్రీకృష్ణదేవుండు

గొప్పసాధ్యము. తదితరులకు చెప్పుటకు వీలులేదనుట.

ఇంక వజ్రోలిసాధనవస్తులు వినుండు. హఠప్రదీపిక ।

శ్లో। తత్ర [illegible]ద్వయంవక్ష్యేదుర్లభం యస్యకస్యచిత్ । క్షీరం చైకం ద్వితీయం తునారీచవశవర్తినీ।

తా। వజ్రోలి అభ్యాసమునందు ఉపయుక్తమైన రెండు వస్తువులను చెప్పుచున్నాడను. అవి (ధనము లేనివానికి దుర్లభములు) అవి యేవనగా ఒకటి తాగుట కొరకు పాలు, మఱొకటి స్వాధీనముగల స్త్రీ। అనివ్రాసియున్నారు. ఇచ్చట స్వాధీనముగల స్త్రీయనుటచే యోగనిష్ఠగల స్వదారని తాత్పర్యము. రెండు దొరికినయెడల పవిత్రమయిన భోగిస్త్రీ యనుట— స్వేచ్ఛగావర్తించుస్త్రీలు పనికిరారనుట—

సోదరులారా! కొందరు తెలియక స్త్రీల రహస్య ప్రదేశమును బండబూతుగా నెంచుచున్నారు. అట్లెంచుట తప్పు. అదిపరమగుహ్యమయిన గోప్యస్థానమనియు మనజన్మస్థానమనియు, దానిని పవిత్రముగా నెంచవలెనదనియు, మంచి మంచి దుకూలాంబరములచే ఆచ్ఛాదనాదులు చేయుచుండవలెననియు, అది ఇంద్రదేవతలచే పాలింపబడుచు ఆనందవిషయముగలదై యున్నదనియు, అందు పరమతేజముగల అనగా చంద్రసూర్య దేవతాత్మకములై శివశ్శక్తియుక్తములై శుక్ల రజస్సులు ప్రభలునివసించుచు ప్రవహించుచున్నవియై యున్నవ

నియు పైనచెప్పినప్రకారము అంతర్బాహ్యములయందు అణి మాదులను చక్కని సంతానాదులనిచ్చునవియైయున్నవని యు వాటియందు అనగా బిందురజస్సులయందు సమస్త దేవతలు సమస్తమైనస్వర్గాదిలోకములు సమస్తధర్మాధర్మములుగలవనియు ఆస్థానమును పరమగోప్యమైన వేదికగనెంచవలసినదని హఠప్రదీపిక ఛాందోగ్యాదులు పలుకుచున్నవి. యెట్లన

శ్రు॥ యోషావావ గౌతమాగ్నితస్యా ఉపస్థఏవసమిద్య దుపమన్త్రయతే। సధూమోయోనిరర్చిర్యదన్తః కరోతి తేఽఙ్గారాసన్ద్రావిస్ఫులిఙ్గాః । తస్మిన్నే తస్మిన్నగ్నౌ దేవారేతో జుహ్వతి తస్యాఆహుతేర్గర్భస్సమ్భవతి॥ అని ఛాందోగ్యం పలుకుచున్నది.

ఇంక హఠయోగ పరమార్థరహస్యము వినుండు.

శ్లో॥ కరణీ విపరీతాఖ్యా హఠయోగ శక్తిచాలనం । ఏత ద్వ్యముద్రాప్రకాశకం జరామరణనాశనం॥ బీజంచ పౌరుషంప్రోక్తం రజశ్చ స్త్రీసముద్భవం । అనయోర్బాహ్య యోగేన సృష్టిః సంజాయతేసృణాం । యదాభ్యం తరయోగస్స్యాత్ తదాయో గీతిగీయతే। బిందుశ్చంద్రమయంప్రోక్తం రజఃసూర్యమయంత థా। అనయోస్సంగమా దేవజాయతే పరమంపదమ్। స్వర్గదో మోక్షదోబిందుః ధర్మదోధర్మదస్తథా । తస్మధ్యే దేవతాస్సర్వాః తిష్ఠంతే సూక్ష్మరూపతః। అని ఆత్మారామ మునీంద్రులవారు సెలవిచ్చియుండిరి. మరియు,

శ్లో॥ సబిందుస్తద్రజశ్చైవ ఏకీభూయ స్వదేహగా।
వజ్రోళ్యభ్యాసయోగేన సర్వసిద్ధిం ప్రయచ్ఛతి॥ శ్లో॥ రక్షేదా
కుంచనాదూర్ధ్వంయారజః సాహియోగినీ। అతీతానాగతావే
త్తిఖేచరీచ భవేద్ధ్రువం॥ శ్లో॥ దేహసిద్ధింలభంతేచ వజ్రోళ్యభ్యా
సయోగతః। అయంపుణ్యకరోయోగోభోగభుక్తే విముక్తిదః॥

అని అమృతసిద్ధిలో పలికియున్నారు. కనుక ఈప్రకా
రము శ్రీకృష్ణమూర్తి వారి చరిత్రలున్నియు పరపవిత్రములై
శాస్త్రసమ్మతముగాను లోకులకు మనోహరములుగాను నున్న
వని యెరుంగవలెను.

యీబిందుధారణ రాజయోగమును దెలిసిన స్త్రీపురు
షులు మహాయోగ పురుషులనియు యోగినులనియు బహు పు
ణ్యాత్ములనియు, అట్టివారు మున్ను గలరనియు [illegible] మందు
అట్టిదనియు తెలియవలసియున్నది.

బిందుధారణ రాజయోగమహిమను వివరించెద,

శ్లో॥ అతిమానుష చేష్టాదిసదా సామర్థ్యమస్య చేత్।
నదర్శయేచ్చ సామర్థ్యదర్శనం కీర్త్యకారణం। స్వల్పంవా బహు
వాదుఃఖం యోగీసర్వథ తెద్ధా। అల్పమాత్రే పురీషశ్చ స్వ
ల్పనిద్రశ్చ జాయతే। లీలయా దూషితాలోలా స్వేదమగ్గంధ
తాసనే। ఏతాని సర్వథా నిశ్చయంజాయంతే [illegible]। తతోధి
కతరాభ్యాసాద్బలముత్పద్యతేబహు। ఏవంభూచరసిద్ధస్స్యాద్

భూచరాణాం జయేత్తమః । వ్యాఘ్రో వాశరభోవాపి గజోగ వయ ఏవవా । సింహోవాయోగినాతేన మ్రియతేహస్త తాడి తః । కందర్పస్య యథారూపంతథా స్యాదపియోగినః । తద్రూప వశగానార్యః కాంక్షంతె తస్యసంగమం । యది సంగంకరో త్యేవ తస్యబిందు క్షయోభవేత్ । వర్జయిత్వా స్త్రియాసంగం కుర్యాదభ్యా సమాదరాత్ । యోగినోంగేను గంధశ్చజాయ తె బింధుధారణాత్ ॥ అని యోగతత్త్వోపనిషత్తు చెప్పుచున్న ది. ఈబింధుధారణయోగము మనోదార్ఢ్యమును పైచెప్పిన యోగసామర్థ్యములను కలిగించునని యెరుంగవలెను. ఇట్టి యోగ మహిమాతిశయములు శ్రీకృష్ణమూర్తివారు గోకులయందున మధురాపట్టణమందున యన్యానమహిమలు అనేకము చూపించినసంగతి యెల్లరకు తెల్లమయిన యంశమే? గనుకనె శ్రీకృష్ణులు పరకాంతలుగానున్న గోపికాస్త్రీలచే కాంక్షింపబడినవారై వారితో పయినాప్పిన బిజోళియోగముచే క్రీడించినారనుట. ఇంకను మ॥రా॥ శ్రీ తురగా వేంకటాచలంపంతులువారిట్లుగా వర్ణించియున్నారు.

శా॥ శ్రీపుష్పేప మమూర్ధవాంగులు పయశ్శ్రీ ధన్యల స్తాంత్సులా । గోపీకాంతుల మన్మథాహ వలసద్గోష్ఠి వినోదంబులన్ । దీప్యత్కల్పచరించి యస్ఖలిత వర్ణింత్వంబుచేనొప్పు శ్రీ । గోపాలున్ మృదువేణునాదకలితుక్ గొల్తున్ మనస్ఫూర్తిమై॥

మఱియు యస్ఖలితబ్రహ్మచర్యము మనోపరముగాను వీర్య పరముగాను పెద్దలు వర్ణించియుండిరి. కనుక శ్రీకృష్ణమూర్తి వారు సనకాదులవలె మనోబ్రహ్మచర్యమును, శంకరభీష్మాదులవలె యూర్ధ్వరేతస్క బ్రహ్మచర్యమును, శ్రీరామాదులవలె విద్యుక్తమయినటువంటి ఏకపత్నీవ్రతముతో స్వపత్నీరతిగల గృహస్థ బ్రహ్మచర్యమును, ఋషిస్వరూపులగు గోపికామణులతో వజ్రోలి ఊర్ధ్వరేతస్క బ్రహ్మచర్య వ్రతమును చక్కగాసల్పి యెల్లరకు మనోహరముగా సంచరించినారు మరియు ఇందుకు పలుతావులయందు యస్ఖలితబ్రహ్మచర్యములో శుకహనుమంత భీష్మాదులు మొదలగువారికన్నను శ్రీకృష్ణమూర్తి వారే అన్ని బ్రహ్మచర్యములయందును ప్రసిద్ధులని వక్కాణించియుండిరి. కనుకనే (యోగయోగీశ్వరః కృష్ణో యోగినాం పార్థో ధనుర్ధరః) అని సమస్తమయినవారు వీరికిట్టులు యిచ్చియుండిరి. మరియు శ్రీకృష్ణమూర్తి వారు భగవద్వ్యక్తులగుటచేతను లీలామానుష విగ్రహులవుటచేతను సమస్తము దానయ్యె మఱియు అన్నిరసములు అనగా నవరసములు నక్కడక్కడ నాటకరంగమందు నటవేషునివలె నటించినారనుట, తనయందలి సత్వములుం దెలియుటకై పరీక్షిన్మహారాజు శుకయోగీంద్రుని యిట్లు ప్రశ్నించినాడు ఎట్లన :—

మత్తకోకిల॥ ధర్మకర్తయు ధర్మభర్తయు ధర్మమూర్తి
యునైనవాఁ డధర్మశీలుఁడు ధర్మనీతియు ధర్మరతియు సేయఁ

గా । నర్తులిర్హరమీాదఁబుట్టి పరాంగనాజనసంగమ । ధర్మమం
చు దలంచిచేసెను దాత్తమానస చెప్పవగా॥

అనిన శుకుం డిట్లనియె.

గీ॥ గోపజనములందు గోపికలందును । సకలజంతులందు
సంచరించు । నామహాత్ముకుఁ బరాంగనలెవ్వరు । సర్వమయు
డు లీలసలిపెగాక ।

తా॥ అన్నియు తానై భగవంతుడు ఇట్లు వినోదము
గా నటించెనుగాని అది పరస్త్రీలతో క్రీడించుటకాదు. గొల్ల
లు గొల్లెతలు మొదలుగా నెల్లజంతువులయందును ఉండునట్టి
మహిమగల కృష్ణునకు ఇతరస్త్రీలని కొందరు స్వస్త్రీలని కొంద
రు గలరా? లేరు. అన్నియు తానే కనుక తనయందుతానే క్రీడిం
చెనని తాత్పర్యము. ఇందుకు నారాయణుడు బృందావ
నమందు చతుర్ముఖబ్రహ్మ గోవులను గోపబాలులను గోపాలకు
లను సంగ్రహించి చేసినప్పుడు శ్రీకృష్ణమూర్తివారు గోపిం
చినవారై యెవరికిని దెలియకుండా తనయోగమహిమచే,

క॥ మురళింపు మనియెనగయు । మరలించు కుమార
కులగ । మగవారి కేవల్పరికింపఁ దా నె మహా । మరలించగ
లీలతో నిక నంగన నైగా ।

తుపత్రికాగ మహేశ కూర్మర్యరసములను జూపుచు తన

నిజంబు బ్రహ్మవేత్తలకు దెలుపుచు ప్రకాశించిరి.

ఇట్లని జ్ఞానవాసిష్ఠమందు శిఖిధ్వజమహారాజుగారి భార్యా చూడాల యను పతివ్రతాశిఖామణి వైరాగ్యసంతుష్టై అరణ్యమధ్యయందు నివసించియున్న భర్తకు సకలోపచారములు సలుపుచు ఇచ్చట రాజకీయ వ్యవహారములు చక్కగా చూచుచు తన యోగమహిమచే శ్రీకృష్ణునివలె అణిమాది సిద్ధులు గలిగినదై యీప్రకారము భర్తను సద్వేత్తనుజేసి స్వారాజ్య సాంబ్రాజ్యము పొంది సుఖించిరనుట,

ఆమెచర్య ఇంక కొంచము పద్యరూపముగా చూపుదును.

సీ॥ ఆకాశమార్గమునందు చరియించునంబుజ కోటర మందుదూరు। భూపీఠమున వేగ మొప్పగ చరియించు। బెలిమితి సలిలము న్భాగగ జేరు। బహువిధాకృతులను బైబైధరియించు। బరదేహమునజొచ్చి బయలువెడలు। భర్తను బోధించు భావము గైకొను। సదుపాయములనెల్ల దానవెదకు। తే॥ పతి యీరీతిగా నణిమాద్యష్టభూతుల నెంచి సమ్ముదాపూర్ణయగుచు సాధ్వి కోరికలు తీరగా నగుచు ముదము, దశలు సంచరించె నిందువదనాక్షి॥

కనుక బుద్ధిమంతులు ఇట్లని శ్రీకృష్ణచరిత్రలు మంచిగా తెలుసుకొనుడి.

యోగసాధనాసక్తిగల ముముక్షులారా?

చక్రనియోగసిద్ధులు కొన్నిటిని ఇందు వ్రాసెదవినుండు.

శ్రు॥ అథసిద్ధిం ప్రవక్ష్యామి సుఖోపాయం సురేశ్వర। జితేంద్రియాణాం శాన్తానాం జితశ్వాసవిచేతసాం। నాదోమనోలయం బ్రహ్మన్ దూరశ్రవణకారణం। బిన్దౌమనోలయం కృత్వాదూర దర్శనమాప్నుయాత్। కాలాత్మని మనోలీనం త్రికాలజ్ఞానకారణం। పరకాయ మనోయోగః పరకాయ ప్రవేశకృత్। అమృతం చింతయెన్మూర్ధ్ని క్షుత్తృష్ణావిషశాంతయె। పృథివ్యాధారయె చిత్తం పాతాళగమనంభవేత్। సలిలేధారయె చిత్తం నామ్భసా పరిభూయతె। అగ్నౌ సంధారతెచిత్త మగ్నినాదహ్యతేసనః। వాయౌ మనోలయన్కృత్వా దాకాశగమనంభవేత్। ఆకాశేధారయె చిత్త మణిమాదికమాప్నుయాత్। విరాడ్రూపే మనోయుఞ్జన్ మహిమానమవాప్నుయాత్। యథాసఙ్కల్పయేద్యోగీ యోగయుక్తో జితేంద్రియః। తథాతత్తదవాప్నోతి భావఏవాత్ర కారణమ్॥

అని యోగశిఖోపనిషత్తు ఘోషించుచున్నది.

శాంభవీ లక్ష్యము.

శ్రు॥ ముహూర్తమపి యోనిత్యం నాసాగ్రే మనసాసహ, సర్వంతరతి పాప్మానం తస్యజన్మశతార్జితం। తారసంయమాత్సకల విషయజ్ఞానంభవతి। నాసాగ్రే చిత్తసంయమాదింద్రలోక

జ్ఞానం। తదధశ్చిత్తసంయమాదగ్ని లోకజ్ఞానం। చక్షుషిసప్త
సంయమాత్సర్వ లోకజ్ఞానం। శ్రోత్రేచిత్తసంయమా ద్యమలో
కజ్ఞానం। తత్పార్శ్వే సంయమాన్నిరరితి లోకజ్ఞానం। పృష్ఠి
భాగే సంయమా ద్వరుణలోకజ్ఞానం। వామకర్ణే సంయమా
ద్వాయులోకజ్ఞానం। కంఠే సంయమాత్సోమలోకంజ్ఞానం।
వామచక్షుషి సంయమాచ్ఛివలోంజ్ఞానం। మూర్ధ్నిన్ సంయ
మాద్బ్రహ్మలోకజ్ఞానం। పాదాధోభాగే సంయమాదతలలో
కజ్ఞానం। పాదేసంయమా ద్వితలలోకజ్ఞానం, పాదసంధౌ సం
యమాన్నితలలోకజ్ఞానం। జంఘేసంయమా త్సుతలలోకజ్ఞానం।
జానౌసంయమా న్మహాతలలోకజ్ఞానం। ఊరౌచిత్త సంయమా
ద్రసాతలలోకజ్ఞానం। కటౌచిత్త సంయమాత్తలాతలలోకజ్ఞానం।
నాభౌచిత్తసంయమా ద్భూలోకజ్ఞానం। కుక్షౌసంయమా ద్భు
వర్లోకజ్ఞానం। హృదిచిత్తసంయమా త్స్వర్లోకజ్ఞానం। హృద
యోర్ధ్వభాగే చిత్తసంయమా న్మహర్లోకజ్ఞానం। కంఠేచిత్తసం
యమాజ్జనోలోకజ్ఞానం। భ్రూమధ్యే చిత్తసంయమాత్తపోలో
కజ్ఞానం। మూర్ధ్నిచిత్తసంయమా త్సత్యలోకజ్ఞానం। ధర్మాధ
ర్మసంయమాదతీతా నాగతజ్ఞానం। తత్తజ్జంతు ధ్వనౌ చిత్తసం
యమాత్సర్వ జంతురుతజ్ఞానం। కలుగునని వాక్యముచున్నది.

2। శ్రు॥ హృదయస్య మధ్యేలోహితం మాంసపిండమ్,
యస్మిన్ తద్దహరం పుండరీకం కుముదమివా నేకధావికసితం।

హృదయస్య దశచ్ఛిద్రాణిభవన్తి। యేషుప్రాణా ప్రతిష్ఠితా।
స్సయథాప్రాణేన సహసంయుజ్యతే తథాపశ్యతి నద్యోనగరాణి
బహూనివివిధానిచ। యదావ్యానేన సహసంయుచ్యతే తథాప
శ్యతి దేవాంశ్చ ఋషీంశ్చ యదాపానేన సహసంయుజ్యతె తదా
పశ్యతి యక్షరాక్షస గన్ధర్వాన్ । యదాశ్రోదానె నసహసం
యుజ్యతె తదాపశ్యతి దేవలోకాన్ దేవాన్ స్కన్దం జయన్తం
చేతి। యదాసమానేన సహసంయుజ్యతె తథాపశ్యతి దృష్టంచా
దృష్టంచ శ్రుతంచా శ్రుతంచ భుక్తంచాభుక్తంచ సచ్చాసచ్చస
ర్వం పశ్యత్యథేమానాడ్యా। దశనాడ్యోభవన్తి। తాసామేకైక
స్యాంద్వాసప్తతి ద్వాసప్తతిశ్శాఖానాడీసహస్రాణిభవన్తి। య
స్మిన్స్వయమాత్మాస్వపితి శబ్దానాంచ కరోత్యథ ద్వితీయేస
జ్కోశే స్వపితితదేమంచలోకం పరంచలోకం పశ్యతి॥

అని సుబాలోపనిషత్తు పలుకుచున్నది.

ఇంకా సోదరులారా? యీలోకమందు గడియారపు యం
త్రమువలె మనలో అష్టదళపద్మము గలదు? అందు జీవహంస
సంచార రహస్యము వాకిట చక్రముగాచూడుడు.

మన భ్రూమధ్యభాగంబున ఇడాపింగళ సుషుమ్నానాడీత్రయము
గంగాయమునా సరస్వతీ యను నామములచే త్రివేణీసంగమమని
యు, త్రికూటమనియు, శృంగాటకమనియు, చతుష్పథమనియు,

ఇట్లనేక పేర్లతో మన మనోనివాసస్థలమయి యందు యాజ్ఞా చక్రము ప్రకాశించుచున్నది. దీనికీపేరు రావడమునకు కారణము. ఇందు బిందువుతో (అనగా బుద్ధియనుట) చిచ్ఛక్తి సహస్రార మునుండి దిగివచ్చి అచ్చటనివసించి ఇంద్రియములను సర్వ విషయములయందు ప్రవర్తింపజేయుటకును భగవత్సృష్టిస్థితిసంహార తిరోధానానుగ్రహములనెడి వ్యాపారములునుగల పంచదేవతలకు (అనగా బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వర సదాశివులచే పంచకర్తల కాజ్ఞాపించుటవలన ఆజ్ఞాచక్రమని నామకరణ మేర్పడినది. దీని మీాద చిచ్ఛక్తికి ఒక అంగుళమువరకు శక్తియనియు, దానిపై మూడంగుళములవరకు వ్యాపినియనియు, అవల నాలుగంగుళములవరకు సమనియనియు, అమీాద నాలుగంగుళములదాక ఉన్మనియనియు, పేర్లుగలుగును. ఈపండ్రెండంగుళములమీాద బ్రహ్మరంధ్రము ఇదే ద్వాదశాంతము దీనియందు వేయిదళములుగల సహస్రారచక్రముగలదు. అది [illegible] వదినైదు చిన్న రేకులుగల ఎనిమిది పెద్ద రేకులు గలిగి అష్టదళ పద్మమని పేరుతో మన బ్రహ్మరంధ్రముక్రింద ప్రకాశించుచున్నదై యున్నది. దీని మధ్యప్రదేశమందు శివబీజమగునట్టి హకారంబును, శక్తిబీజంబైన సకారంబును ఈరెండింటను [illegible] వలె శివశక్తులకు ఐక్యస్థానము. శివకళయగు విజ్ఞానము హెచ్చినపుడు హకారముప్రక్కను, శక్తికళయగు ప్రపంచజ్ఞానము హెచ్చినపుడు సకారముప్రక్కను వాలుచు బిందురూపమయిన

బుద్ధితత్వము వెలుఁగుచుండును. ఇదే మహాకాక్షరము.

దీనిని దెలిసి లక్ష్యముంచినవారే పరమహంసలు, అవ
ధూతలు జీవన్ముక్తులు, (ఇందుకు శ్లో॥ భ్రువోర్మధ్యే అధఃపద్మం
ద్విదళం తత్రశోభితం । హంసం ద్వ్యక్షరసంయుక్తం । వర్త
తే వాయుమండలం । తన్మధ్యే మాత్మజ్యోతిశ్చ బిందురూపం
విరాజతే ॥ జ్వలత్కాలానలాభాసా తటిత్కోటిసమప్రభం ॥
అని రాజరాజేశ్వరీ యోగశాస్త్రం పలుకుచున్నది.

ఈహాకారబిందు సహాకారములె పతిపాశపశువులు, నా
దబిందుకళలు, సోమసూర్యాగ్ని మండలములు, పురుషప్రకృతి
స్త్రీప్రవాహములు, శుక్లమిశ్ర రక్తపాదుకలు, అని చెప్పబడును.
మరి యీహాకారబిందు సకారములు తమ్మునమ్మినవారి సంసా
రబంధము హరించునవి గావున హంసయనబడును. శ్లో॥ గమాగ
మస్థం గగనాదిశూన్యం । చిద్రూపదీపం తిమిరాపహారం । ప
శ్యామి తే సర్వజనాంతరస్థం నమామి హంసం పరమాత్మరూపం॥
మఱి హాకారము సోమము సకారము అగ్ని బిందువే మోక్షము,
దీని ఐక్యమే అగ్నిసోమీయయజ్ఞము, ఇదే కర్మకాండవిదులు
చేయు బహిర్యజ్ఞము, మఱి తత్పద మేహాకారము, త్వంపద మే
సకారము, వీని యైక్యమైన అసిపదమే బిందువుగావున జ్ఞానుల
కు నిదియే జీవేశ్వరైక్యరూపమగు యోగయజ్ఞము, మఱియు
యీహంస యేగురు పాదుక గావున అజపగాయత్రీ మంత్రజప

ము సహసలేము సమర్పింపబడును. మరి యిదే జ్ఞానాజ్ఞాన మిళి
తమయిన ప్రపంచమను నీళ్లనెడి యజ్ఞానమును విడిచి పాలనెడు
పరమాత్మజ్ఞానమును గ్రహించునుగావున హంసపక్షియని బిందు
తత్త్వమునకు అనగా జీవునకు నామమేర్పరచబడినది. మఱియు
యీహంసహంసపై చెప్పిన యష్టదళపద్మమందలి పూర్వరేఖ వ
యినవారిలేవుడు. పుణ్యకర్మములు చేయవలెనను తలంపును
ఆగ్నేయదళమందు వాలినపుడు సోమరితనము ఆలస్యము లోనయి
నవృత్తులును, దక్షిణపు దళమందు వ్రాలిన క్రూరపు పనులు
గావింపవలయునను తలంపును, నైరుతిదళమందుచేరిన పాపకా
ర్యములు సలుప వలయునెడి బుద్ధులును, పశ్చిమదళమందు ని
లిచిన ఆడుట పాడుట లేక పని చూచుట మొదలగునవి చేయ
వలెననెడి యెన్నికలును, వాయువ్యదళమందుచేరిన నడుచుట
పరిగెత్తుట దుముకుట మొదలగునవి చేయ తలచు కోరికలును,
ఉత్తరపుదళమందు వాలిన పదార్థములు ననుభవింపవలెనను యి
చ్ఛలు కలుగును, ఈశాన్యదళమందు చేరిన దానములు త్యాగ
ములు మొదలగునవి చేయవలెనను యభిలాషలును, కమలమధ్యం
బుచేరిన వైరాగ్యము ఉపశాంతి దమము మొదలగు సాత్వికవృ
త్తులును, కేసరములయందు ప్రవేశించిన జాగ్రత్తయు, దుద్దు
నందుచేరిన స్వప్నంబును, పద్మనాళమున దిగిన నిద్రయును క
లుగును, మరి యీపద్మమును విడుచుటనే తురీయము. అని
హంసోపనిషత్తునందు కైవల్యనవనీతమందు చూడుడు.

ఈరహస్యము తెలిసిన ముముక్షువులు మనోమారుత
ములులను. అందు పూర్వదశమందు వకటి నిలిపిన రెండవదియు
నిలచి తుకియబ్రహ్మానందము జెందుదురని యెరుంగవలెను.

## మార్కండేయపురాణము, పురంజనరహస్యము.

వ॥ ప్రవిమలజ్ఞాన ప్రాకారంబును, శల్యకీలకంబును, చ
ర్మకుడ్యంబును, రక్తమాంసాను లేపంబును, నానాస్నాయు వే
ష్టబును, మహాపూయామూముఖంబును, నైన పురంబున పురు
షుండను రాజు. (అనగా జీవుండనుట,) ఆరాజునకు మనోబుద్ధు
లు పరస్పర విరోధులైన మంత్రులు, కామక్రోధ లోభ మో
హంబు లత్యంత బలవంతులై శత్రువులు, ఈబుద్ధి శత్రు
వులు చేరకుండ నగరపతి యన వీటివాకిళ్ళు పదిలంబుగా సం
వృతంబు జేసికొనియుండి తాను నిరాతంకుండును సమాధి స్వ
ర్గబలసంపన్నుండును, పరమానురాగుండును నగు, నవ్వాకిళ్ళ
గట్టు సనసముట్టుండమ్మనేని కామమహాశత్రుండు నేత్రాది పంచ
ద్వారప్రవిష్టుండై సర్వంబును వ్యాపించు. ఆవెనుక సమస్త్రవి
నపతులుం బ్రవేశింతురు వెళ్ళ వృకంగూడి యింద్రియంబుల
తోడను మనంబుతోడను గూడఁ క్లేశం బొసగించి దుష్టనపరివా
రంబుతో వారసదులై కోటయుండెందొంగి సర్వంబును దార
మి యెక్కింతురు. అంత నష్టభాషుండగు మంత్రిసహితుండను విగ్ర
హపతివ రుండును నగు నని చెప్పియున్నారు, గావున బుద్ధమంతు

లు. శ్రీశంకరయతీంద్రులు చెప్పినట్లు, శ్లో॥ ఆరూఢస్య వివే కాశ్వం తీవ్రవైరాగ్య ఖడ్గినః। తితీక్షావర్మయుక్తస్య ప్రతియో గీ నదృశ్యతే॥

తా॥ వివేకమను నశ్వమును నెక్కినవాడును తీవ్రవైరా గ్యమను ఖడ్గమును ధరించినవాడును, ఓర్పను కౌచమును దొడి గికొనినవాడును నగు పురుషునకు విరోధి యుండనేరదని వేదాం తగ్రంథమాల చెప్పుచున్నది. ఇన్నిటికిని యస్ఖలితబిందుధారణ బ్రహ్మచర్యము ముఖ్యసాధనమైయున్నది. బుద్ధిమంతులు ఇంద లిరహస్యములు గ్రహింతురుగాక. శ్రీ శ్రీ శ్రీ.

ఇట్లు విన్నసించు సజ్జనవిధేయుఁడు,
ముక్కామ్నారి గోపాలదాసు.

బ్రహ్మచర్యప్రతప్రకాశిక.

సంపూర్ణము.

విజయతేతరామ్. శ్రీకృష్ణార్పణమస్తు.



# శుద్ధపత్రిక.



| తప్పులు. | పుట. | ఒప్పులు. | పుట. |
|---|---|---|---|
| వరూపము. | 8 | స్వరూపము. | 8 |
| గీ. జ్ఞానాజ్ఞానములకు పా<br>శ్యయముబుద్ధి। తత్వ<br>మహంకారానూనలక్షణా<br>ఢ్యంబైన యొఱుక, దాని<br>నిజవుడని చెప్పె। సుతుల్ | 12 | క॥ జ్ఞానాజ్ఞానంబులకుం। దా<br>నయుపాశ్రయముబుద్ధితత్వ<br>మహంకారా। నూనలక్షణాఢ్యం<br>బైన యొఱుక। దానికిప్రడని<br>చెప్పెశ్రుతుల్॥ | 12 |
| అని | 39 | అనియున్నదగునుక | 39 |
| ఆడ్డ | 39 | అడ్డ | 39 |
| యు | 41 | ఆవియు | 41 |
| యుష్కలిని | 42 | యుష్కలిత | 42 |

---

☞ ఈపుస్తకము భవాని ముద్రాక్షరశాలలో 44 పుట వరకు ముద్రింపించి మిగిలిన పుటలు రంగా అండు కో, లో ముద్రణచేయడమైనది.

